POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి
2
సంచిక
39
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

28 సెప్టెంబర్ 2017, 07 మొహర్రం 1439 హి.ఖ, 28 తబూఖ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

**నేను దేవునిపై ప్రమాణం చేసి నిజమే చెబుతున్నాను. నేను నా జమాఅత్ సభ్యులం అందరము ముసల్మానులమే. మేమందరం ఒక స్వచ్ఛమైన విశ్వాసి విశ్వసించిన విధముగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్వసించెదము. ఇస్లాం సాంప్రధాయాలకు భిన్నముగా ఒక్క అడుగు వేయుటను కూడ నేను వినాశంనకు గురి చేయునని విశ్వసించెదను.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నన్ను వ్యతిరేకించుటలో నా జాతి తొందర పడడమే గాకుండా నా పట్ల ఎంతో కఠినముగా వ్యవహరించినదని నేను ఎంతో బాధతో ఈ విషయంలో విచారణ వ్యక్తం చేయుచున్నాను. కేవలం మసీహ్ మరణ విషయంలోనే విభేదము గలదు, అందుకు తగిన ఆధారములను నేను పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రధాయము, అనుచర వర్గీయుల ఏకాభిప్రాయము మరియు వివేకవంతమైన ఆలోచనల ద్వారా, పూర్వ గ్రంథాలలో పెర్కొనబడిన వాటి ఆధారముగా నేను నిరూపించేవాడిని, నిరూపించగలను. అంతేగాకా హన్ఫీ అభిమతం గలవారి దృష్ట్యా, హదీసుల ప్రకారం, ధర్మశాస్త్రపు ఆధారాలతో కూడిన నిదర్శనాలు కూడ నాకు అనుగుణముగానే ఉన్నాయి. కాని వారు ఈ విషయమును గూర్చి నన్ను పూర్తిగా అడిగి తెలుసుకొని, నేను చూపించే సాక్ష్యాధారాలను క్షుణ్ణముగా పరిశీలించె బదులు ఈ విషయములో నన్ను ఎంతగా వ్యతిరేకించిరనగా చివరికి వారు నాకు అవిశ్వాసుడని నామకరణం కూడ చేసిరి. ఇవియే గాకా వారికి ఇష్టము వచ్చినట్లు నా గూర్చి ప్రచారం చేసిరి. వాటిని నాకు అంటగట్టిరి. న్యాయం, ధర్మం, పద్ధతి ప్రకారముగా ముందుగా వారు నన్ను అడిగి తెలుసుకోవలసినది. ఒకవేళ నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త వాక్కులను శ్రుతిమించి మాట్లాడినచో అప్పుడు వారు నా గూర్చి వారికి ఇష్టము వచ్చినట్లు అనగానా పేరు దజ్జాల్, కజ్జాబ్ అని ప్రచారము చేసుకొనుటకు అర్హులు అయ్యేవారు, కాని ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించు విషయంలో ఏ కొద్ది పాటి భేదము చోటు చేసుకున్నను అది విశ్వాసమే అనబడుతుందని నేను ప్రారంభము నుండే వారికి తెలియపర్చుతూ వచ్చాను. వారి అనుసరణను ఎవరైన కొద్దిగా వీడినను అది నరకాగ్నికి గురి చేయునను అనునదే నా అభిమతం అని కూడ ప్రకటించాను. నా ఈ అభిమతాన్ని కేవలం నా ఉపన్యాసాలలోనే గాకుండా నేను నచించినటు వంటి 60కి పైగా పుస్తకాలలో కూడ చాలా స్పష్టముగా పొందుపర్చాను. రాత్రింభవళ్ళు కూడ నేను ఈ విషయంలోనే చింతించుతాను. ఒకవేళ నిజముగా ఈ వ్యతిరేకులకు దేవుని పట్ల భయము ఉన్నచో ఇస్లాం ఖండించు ఈ విషయమును నీవు ఎలా ఆచారిస్తున్నావు?, ఇందుకు కారణమేమిటి? ఇందుకు నీవు ఏం సమాధానమును చూపిస్తున్నావు? అని ప్రశ్నించవలసిన బాధ్యత వారికి లేదా?. కాని వారు అలా చేయడం లేదు. ఈ విషయంలో వారికి ఏ మాత్రం భయము లేదు. కేవలం వారు ఆలకించారు, అవిశ్వాసుడని ప్రకటించారు. వారి ఇట్టి చర్యను ఎంతో హేయమైన చర్యగా నేను భావిస్తున్నాను. ఎందుకనగా ముందుగా తెలుసుకోవలసిన విషయము ఏమిటనగా, మసీహ్ జీవించి ఉన్నాడా? మరణించి ఉన్నాడా? అనే విషయాలు ఇస్లాంలో ప్రవేశించడానికి నిబంధనలు కావు. ఇక్కడ కూడ హిందువులు, క్రైస్తవులు కూడ ఇస్లాంను స్వీకరిస్తున్నారు. వారితో కేవలం **ఆమన్‌తు బిల్లాహి వ మలాఇకతి వ కుతుబిహి వ రసూలిహీ వల్ ఖద్రి ఖైరిహి వ షర్రిహి మినల్లాహి తాలా వల్ బఅస బఅదల్ మౌత్** ను కాకుండా పై విషయాలను కూడ అంగీకరింప జేస్తారా?. వాస్తవానికి ఇది ఇస్లాం సమస్యయే కాదు. అలాంటప్పుడు నేను మసీహ్ మరణం గూర్చి ప్రకటించగానే ఇతడు అవిశ్వాసుడు, దజ్జాల్ ఇతడు మరణించినచో ముసల్మానుల సమాధులలో సమాధి చేయకూడదు, అతని సంపధను దోచుకోవడం కూడ సమంజసమే, వారి మహిళలను వివాహం చేసుకోకుండా తమ గృహాలలో ఉంచుకోవడం కూడ న్యాయబద్ధతే, అతనిని హత మార్చడం పుణ్యఫలమే నని మొ॥ విషయాలను ప్రకటిస్తూ నాపై ఇంతగా ఎందుకు విరుచుక పడుచున్నారు?. ఒక కాలంలో ఈ మౌల్వీలే ఒక వ్యక్తిలో 99 శాతంలో అవిశ్వాస లక్షణాలు ఉండి కేవలం ఒక్క శాతం విశ్వాస లక్షణాలు ఉన్నను అతనిపై అవిశ్వాస ఫత్వా జారి చేయకూడదు, అతనిని ముసల్మానుడి గానే భావించాలని ప్రచారం చేసేవారు. కాని నేడు వీరికి ఏమైంది. నేను వారికి కన్న హీనముగా కనబడు చున్నానా?. నేను నా జమాఅత్ అష్హదు అన్ లాఇలాహా ఇల్లల్లాహు వదహు లాషరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు పఠించడం లేదా?, నేను నమాజ్‌లు సల్పడం లేదా?, నా శిష్యులు నమాజ్‌లు సల్పడం లేదా?, మేము రమజాన్ మాసంలో ఉపవాస దీక్షను పూర్తి చేయడం లేదా?. హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం రూపంలో ప్రవేశపెట్టిన సిద్ధాంతాలన్నింటిని మేము పాటించడం లేదా?.

నేను దేవునిపై ప్రమాణం చేసి నిజమే చెబుతున్నాను. నేను నా జమాఅత్ సభ్యులం అందరము ముసల్మానులమే. మేమందరం ఒక స్వచ్ఛమైన విశ్వాసి విశ్వసించిన విధముగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్వసించెదము. ఇస్లాం సాంప్రధాయాలకు భిన్నముగా ఒక్క అడుగు వేయుటను కూడ నేను వినాశంనకు గురి చేయునని విశ్వసించెదను. ఇవియే గాకా నా అభిమతం ఏమిటనగా, ఒక వ్యక్తి ఎన్ని శుభములను, అనుగ్రహములను పొందు సామార్థంను కల్గియుండునో, దైవ సామీప్యంలో ఏ స్థాయికి చేరుకోను సామార్థ్యం ఉండునో అవన్నియు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన విధేయత, సంపూర్ణమైన అభిమానం వలనే సాధ్యమగును. లేనిచో పొందలేరు. నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మార్గము కాకుండా సన్మార్గామును చూపు మరే మార్గము లేదు. అంతేగాకా మసీహ్ అలైహిస్సలాం ఈ ప్రాపంచిక శరీరంతోనే ఆకాశముపైకి సజీవముగా వెళ్ళాడనే విషయమును , మరియు నేటికి సజీవంగానే ఉన్నాడనే విషయమును మాత్రం నేను అంగీకరించను. ఇది సత్యం. ఎందుకనగా ఈ విషయమును అంగీకరించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కించపర్చినట్లు, అవమానించినట్లు అగును. ఒక్క క్షణం కోసం కూడ నేను ఈ అవమానమును భరించలేను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 63 సంవత్సరాల వయస్సులో మరణించినారనే విషయం అందరికి తెలుసు. మదీనా పట్టణంలో వారి సమాధి కూడ గలదు. ప్రతి సంవత్సరం అచటికి కొన్ని లక్షల మంది హజ్ చేయుటకు వెళ్ళేదరు. ఇప్పుడు ఒకవేళ ఎవరైన మసీహ్ మరణించాడని నమ్మినచో లేదా మరణంను మసీహ్‌కి అంటగట్టినచో అది అగౌరవం, అవమానంగా భావించినచో మరి నేనెందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో ఈ అగౌరవంను, అవమానంను భరించాలి?. ఒకవైపు మీరు ఎంతో సంతోషంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారని తెల్పుచున్నారు. మౌల్వీలు ఎంతో ఉత్సాహంతో వారి (స) మరణ ఘట్టమును వివరిస్తుంటారు. అంతేగాకా అవిశ్వాసుల ముందు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారని ఎంతో ఆనందముగా స్వీకరిస్తారు. అలాంటప్పుడు మసీహ్ మరణ విషయం రాగానే మీకు ఏం అవుతుందో తెలియదు, విషయం చెప్పెవారిని కన్ను ఎర్ర చేసి చూస్తుంటారు. ఒకవేళ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం పట్ల కూడ మీకు ఇంత బాధ, ఆవేదన ఉండి కన్నీరు మున్నీరు అయినచో మాకు ఎలాంటి బాధ ఉండేది కాదు.

**(లేక్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 258-252)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

### ఖాతమున్నబియ్యీన్ సరియైన భావము

(హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనములు)

✡ ✡ ✡

"నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను."

**(తఖ్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)**

ఖత్మె నబువ్వత్‌ను నమ్మరను ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

"మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మె నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు."

**(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)**

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

"నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తఆలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము."

**(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)**

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

ہم تو رکھتے ہیں مسلمانوں کا دیں دِل سے ہیں خُدّامِ ختم المرسلیں

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్ముల్ ముర్సలీన్ సేవకులము.

شرک اور بدعت سے ہم بےزار ہیں خاک راہِ احمد مختارؐ ہیں!

అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్ (సల్లం) మార్గ ధూళిమి.

تم ہمیں دیتے ہو کافر کا خطاب کیوں نہیں لوگو تمہیں خوفِ عقاب

(ఓ వ్యితిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి ఎందుకు భయము లేదు.

"ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మె నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మె నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సం॥ల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్తృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును."

**(అల్‌హకమ్:10 జూన్ 1905:పుట2)**

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు."

**(హాషియా హఖీఖతుల్ వహీ : పుట 97)**

"ఒక సమాజపు వ్యక్తి కేవలము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ వలన దైవవాణి, సువార్తవాణి ప్రవక్తృత్వ స్థాయి పొందినచో, సందేశహరుని పేరుతో సత్కరించబడినచో దీని వలన ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు. ఎందుకనగా అతను సమాజపు వ్యక్తి, అతని స్వంత ఉనికి ఏమియును లేదు. అతని విశిష్టత అతను అనుసరించిన ప్రవక్త విశిష్టత. అతడు ప్రవక్త మాత్రమే అనబడడు, ప్రవక్త, సమాజపు వ్యక్తి అని అనబడును. కాని సమాజపు వ్యక్తి కాని ప్రవక్త వచ్చినచో ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధము ఏర్పడును."

**(చశ్మ మసీహీ: 69 హాషియా)**

"నూతన శాసన ఆదేశములతో కూడిన ప్రవక్తృత్వము మాత్రమే అంతమైనది లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణను వీడి ప్రకటించబడని దావా. కాని ఒక వ్యక్తిని దైవవాణిలో అల్లాహ్ తఆలా సమాజపు వ్యక్తిగా అభివర్ణించగా రెండవ వైపు అతని పేరు సందేశహరుడని నిర్ణయించినచో ఈ దావా పవిత్ర ఖుర్ఆన్‌నకు విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ ప్రవక్తృత్వము సమాజపు వ్యక్తి అయినందున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు ఛాయగా యుండును. పూర్తి స్థాయి స్వతంత్ర ప్రవక్తృత్వము కాదు."

**(జమీమ బరాహీనె అహ్మదియ్య 5వ భాగము పుట 177-178)**

తమ ప్రవక్తృత్వ బిరుదు గురించి వారిట్లనిరి.

"ఈ సత్కారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో నాకు లభించినది. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తిని కానిచో, వారిని అనుకరించనిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు యుండినను ఈ దైవవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి. శాసనముతో కూడిన ఏ సందేశహరుడు రాలేదు. కాని ముందుగానే సమాజపు వ్యక్తి అయిన శాసనరహిత సందేశహరుడు రావచ్చును. ఇదే తరహాలో నేను సమాజపు వ్యక్తిని, ప్రవక్తను కూడ."

**(తజల్లియాతె ఇలాహియ్య : పుట 24)**

"అల్లాహ్ తాలా పదే పదే నాకిట్లు వార్తనందించెను. అతడు నాకు ఎంతో గొప్పతనము ప్రసాదించును, నా ప్రేమను హృదయములలో నాటును, నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంత నైపుణ్యము చెందుదురనగా తమ సత్య జ్యోతి, తమ నిదర్శనములు, తమ సంకేతములతో అందరిని అసమాధనపరచుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ ఎంతో వేగముగా పెరుగును, వ్యాపించును. తుదకు భూమిని ఆవహించుకొనును. మధ్యలో అనేక ఆటంకములు ఏర్పడును. ఆపదలు వచ్చును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించును. తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను. రాజులు నీ వస్త్రముల నుండి శుభములు పొందు విధముగా నేను నీకు శుభము వెనుక శుభము ప్రసాదింతును.

కనుక ఓ వినువారు వినుము! ఈ విషయములను గుర్తుచుకొనుము! ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము! ఇది అల్లాహ్ తఆలా వాఖ్యము. ఒక రోజు పూర్తి అగును."

**(తజల్లియాతె ఇలాహియ్య : పుట 21-23)**

# జుమా ప్రసంగము

సభలో పాల్గొనుటకు నేడు మనమిక్కడ సమావేశమైనాము. ఏదో ప్రాపంచిక ఆనందము లేదా కేరింతలు లేదా ఏదో ప్రాపంచిక ఉద్దేశము కొరకు కాక ఇక్కడి కార్యక్రమాలలో పాల్గొని ఒక ఆధ్యాత్మిక వాతావరణములో ఉండి తమ ఆధ్యాత్మికతను పెంచుకోవాలని, తమ విద్యా ప్రామాణాలను పెంచుకోవాలని, తమ విశ్వాస స్థితిని మెరుగు పరచుకోవాలని, తమ ఆచరణా వ్యవహారాలను తీర్చిదిద్దుకోవాలని, అల్లాహ్ తఆలా భీతిని అవలంభించాలని, అల్లాహ్ తఆలా హక్కులు, అతని దాసుల హక్కులు చెల్లించాలని మనమిక్కడి సభలో పాల్గొన్నామని ప్రతి అహ్మదీయునికి తెలుసు.

“ కేవలం దుఆపై ఆధారపడి, ఎలాంటి వ్యూహ్యాన్ని రచించని వ్యక్తి దోషి అనబడును. అదే విధముగా కేవలం వ్యూహ్యాన్ని రచించి, అదియే చాలునని భావించు వ్యక్తి నాస్తికుడు అనబడును. కాని దుఆను, వ్యూహ్యాన్ని కలిపి పని చేయడాన్నే ఇస్లాం నేర్పుతుంది. అందుకే నేను మీకు తెలియజేయున దేమనగా పాపాల నుండి, అశ్రద్ధ నుండి కాపాడబడుటకు మీరు రచించ వలసినన్ని వ్యూహ్యలను రచించండి. అదే విధముగా అందుకోసం మీరు చేయవలసిన దుఆలన్నింటిని చేయండి. అందుకోసమే పవిత్ర ఖుర్ఆన్ ఈ రెండు విషయాలను దృష్టిలో పెట్టుకొనియే తన మొదటి అధ్యాయములోనే ఈ విషయమును గూర్చి విడమర్చి తెల్పినది.

“ ఈ జమాఅత్‌ను స్థాపించుటలో గల దేవుని ఉద్దేశము ఏమిటి?, అందుకోసం మనం ఏమి చెయ్యాలి?. అనే విషయాలు ఒకవేళ మన జమాఅత్ సభ్యులకు తెలియనిచో వారు ఆ ఈ విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నించాలి. అంతేగాకా కేవలం నామ మాత్రముగా బైఅత్ చేసి, నన్ను ఇమామ్‌గా స్వీకరించినచో మోక్షము లభించునని ఆలోచించడం కూడ తప్పిదమే అగును. అందుకే దేవుడు మన నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలియపర్చడమే సమంజసమని నేను భావిస్తున్నాను.

ఈ కాలము ప్రపంచమును అల్లాహ్ తఆలా నుండి దూరముగా తీసుకెళ్లినది. ప్రగతి పేరున వచ్చే ప్రతి దినము దూరము తీసుకెళ్లుటకు ఒక క్రొత్త ప్రయత్నము చేయుచున్నది. నేడు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పాటు చేసుకొనుటకు, అల్లాహ్ జ్ఞానము పొందుటకు ప్రయత్నించుట ఒక అహ్మదీయుని కర్తవ్యము. పొడిచే ప్రతి పొద్దులో ఈ జ్ఞానములో ప్రగతి చెందవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానంను కేవలం నోటి మాటలతో, నినాదాలతో మాత్రమే కాకుండా వారి గొప్ప ఆదర్శమును అనుసరిస్తు వారిపై ప్రేమాభిమానాన్ని చాటుకోవలెను.

“ సంస్కరణ, దైవభీతి, సద్గుణము, ప్రవర్తనలను చక్కదిద్దు కోవలెను. నా జమాఅత్ సభ్యులను చూసినచో నాకు చాలా బాధ కల్గుతుంది. ఎందుకనగా వారు చిన్న చిన్న విషయాలకే తగువులాడు కొంటున్నారు. ఒక సమావేశంలో ఒకరిని ఉద్దేశించి అతడు తెలివి లేనివాడు అనడం కూడ పొరపాటుయే. ఒకవేళ ఏ సోదరునిలోనైన ఏదేని చెడు లక్షణము ఉన్నచో అతనిని దాని నుండి కాపాడమని అల్లాహ్ తాలాతో దుఆ చేయుము. అంతేగాని దానిని గూర్చి ఇతరులకు తెలియజేయకుము.”

ఈ విలువలను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! వారి బైఅత్‌లో చేరిన తరువాత వారి అవతరణ ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగుదుము గాక, దానిని పూర్తి చేయువారమగుదుము గాక! తమ సర్వ శక్తులను ఒడ్డి తమ ప్రతిభను ఉపయోగించు వారమగుదుము గాక! ఈ వాస్తవికతను ప్రపంచానికి తెలియజేయు వారమగుదుము గాక! ( ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 ఆగష్టు 2017 (25 జహూర్ 1396 హి.ష) తేదీన డిమ్ ప్రాంతమ్, కల్సర్ ఓవే జర్మనిలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

సభలో పాల్గొనుటకు నేడు మనమిక్కడ సమావేశమైనాము. ఏదో ప్రాపంచిక ఆనందము లేదా కేరింతలు లేదా ఏదో ప్రాపంచిక ఉద్దేశము కొరకు కాక ఇక్కడి కార్యక్రమాలలో పాల్గొని ఒక ఆధ్యాత్మిక వాతావరణములో ఉండి తమ ఆధ్యాత్మికతను పెంచుకోవాలని, తమ విద్యా ప్రామాణాలను పెంచుకోవాలని, తమ విశ్వాస స్థితిని మెరుగు పరచుకోవాలని, తమ ఆచరణా వ్యవహారాలను తీర్చిదిద్దుకోవాలని, అల్లాహ్ తఆలా భీతిని అవలంభించాలని, అల్లాహ్ తఆలా హక్కులు, అతని దాసుల హక్కులు చెల్లించాలని మనమిక్కడి సభలో పాల్గొన్నామని ప్రతి అహ్మదీయునికి తెలుసు.

అల్లాహ్ తాలా హక్కులు, అతని దాసుల హక్కులు ఏమిటొ మాకు తెలియవని బహుశా అహ్మదీయేతరులు చెప్పుకోవచ్చును. కాని అహ్మదీయులు ఈ విధముగా చెప్పుకోలేరు. వారి ముందు పదే పదే ఈ విషయాలను ప్రస్తావించడం జరుగుతుంది. ఏ నాటికి తరిగిపోని విజ్ఞాన సంపదను అందించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనపై ఎంతో ఉపకారము చేసిరి. ఒక విషయాన్ని కొందరు గతంలో విని ఉండవచ్చును లేదా చదివి ఉండవచ్చును, కాని వాటిని మరల విన్నచో లేదా మరల చదివినచో ఆ అంశంలో ఒక నూతన విషయం లేదా ఒక క్రొత్త ఆలోచన వారిలో వెలుగు చూచును. మరల ఒక అహ్మది బైఅత్ చేసినప్పుడు అతనికి ఈ విషయాలను తెలియపర్చుటకై ఆ బైఅత్ నిబంధనలలో ఈ విషయాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంక్షిప్తముగా పొందుపర్చిరి. కావున ఈ సభలో పాల్గొను మన ఉద్దేశమును మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను.

నేనిప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. విశ్వాసముల ప్రభావము ఆచరణపై పడునని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

‘‘ఇస్లాం రెండు భాగాలలో గలదు. దేవునితో మరొకరిని జోడించకుండా, అతని ఉపకారముల వలన అతని పట్ల పూర్తి విధేయత అవలంభించుట ఒకటి. అలా కానిచో దేవుని లాంటి ఉపకారుడు, బోధకుడిని తిరస్కరించి న ందున షైతాన్ అనబడును. ప్రాణుల హక్కులను గుర్తించి సాధ్యమైనంత వరకు చెల్లించుట రెండవది. పెద్ద పెద్ద పాపాలకు అనగా వ్యభిచారం, దొంగతనం, అసత్యము, నిందించుట వంటివి పాల్పడిన జాతులన్ని నాశనమై పోయాయి. మరి కొన్ని జాతులు కేవలం ఒకే ఒక్క పాపంనకు పాల్పడినను కూడ నాశనమైనాయి. కాని ఈ ముస్లిం సమాజం దేవుని ప్రత్యేక మైన కనుసైగలలో ఉన్నటువంటి సమాజం కావున ఈ సమాజంను అతడు ఎన్నడు నాశనం చేయడు. ఒకవేళ మనము చూసినచో ముస్లింలు చేయని పాపాలు అంటూ లేవు. ప్రతి ఒక్కరు ఒక్కొక్క ఆరాధకుడిని సృష్టించుకున్నారు. వాస్తవమేమనగా విశ్వాసము స్వచ్ఛమైనచో వారి ఆచరణలు కూడ అందుకు అనుగుణముగానే ఉండును. స్వచ్ఛతతో, లోపరహిత విశ్వాసమును అవలంభించు మరియు దేవునికి సాటిగా మరొకరిని ఆరాధించని వ్యక్తి

ఆచరణలు కూడ స్వయముగా స్వచ్ఛమైనవిగా, ప్రభావితపర్చు విధముగా ఉండును. ఈ కారణం చేతనే ముసల్మానులు స్వచ్ఛమైన విశ్వాసమును వీడినందున చివరికి దజ్జాల్‌ను వారు తమ దేవునిగా భావించుకోసాగిరి. ఎందుకనగా దజ్జాల్‌లో దేవుని లక్షణాలన్ని ఉన్నాయని కూడ వారు అభిప్రాయ పడసాగిరి. దజ్జాల్‌లో దేవుని లక్షణాలన్ని ఉన్నాయని వారు అంగీకరించి, దానిని దేవుడని పిలవడంలో దజ్జాల్ తప్పు ఎక్కడ గలదు?. స్వయముగా మీరే దజ్జాల్‌కు దేవుని అధికారములను కట్టబెట్టుతారు, కాని దేవుడు మాత్రం మీ విశ్వాసము స్వచ్ఛమైనచో మీ కర్మలు కూడ స్వచ్ఛతగానే ఉండునని, వాటి వలన ఎలాంటి విపత్తులు తలెత్తవని తెలుపుచున్నాడు. అందుకే సన్మార్గంను అవలంభించుట తప్పనిసరి, దేవుడు పదే పదే నాతో **"అల్ ఖైరు కుల్లుహు ఖుర్‌ఆన్"** అని తెల్పినాడు. **"దేవుడు ఒక్కడే అతనికి సాటి మరొకరు లేరు"** రని అది బోధిస్తున్నది. ఖుర్‌ఆన్ బోధనలే సత్యవంతమైనవి."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 420-421 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)**

శుభములన్నింటిని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అన్వేషించుము. అల్లాహ్ తఆలాను ఆరాధించుము. అతని హక్కులు చెల్లించుము. మానవుల హక్కులు కూడ చెల్లించగలరు.

అందుకే మనము దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి మరెవ్వరు లేరని, పూర్తిగా అతనికి విధేయులమై ఉండవలెనని, అతని హక్కులను చెల్లించవలెనని గ్రహించవలెను. అప్పుడే మనము అతని స్థాయికి అనుగుణముగా అతనిని ఆరాధించగలము. దైవ జ్ఞానంను పొందుటకే ఈ సమాజంను ఏర్పాటు చేయడమైనదని, వారి బైఅత్ పరంపరలో చేరుటకు కూడ ఇదే ముఖ్య కారణమని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి:

" కేవలం దుఆపై ఆధారపడి, ఎలాంటి వ్యూహ్యాన్ని రచించని వ్యక్తి దోషి అనబడును. అదే విధముగా కేవలం వ్యూహ్యాన్ని రచించి, అదియే చాలునని భావించు వ్యక్తి నాస్తికుడు అనబడును. కాని దుఆను, వ్యూహ్యాన్ని కలిపి పని చేయడాన్నే ఇస్లాం నేర్పుతుంది. అందుకే నేను మీకు తెలియజేయున దేమనగా పాపాల నుండి, అశ్రద్ధ నుండి కాపాడబడుటకు మీరు రచించ వలసినన్ని వ్యూహ్యాలను రచించండి. అదే విధముగా అందుకోసం మీరు చేయవలసిన దుఆలన్నింటిని చేయండి. అందుకోసమే పవిత్ర ఖుర్‌ఆన్ ఈ రెండు విషయాలను దృష్టిలో పెట్టుకొనియే తన మొదటి అధ్యాయములోనే ఈ విషయమును గూర్చి విడమర్చి తెల్పినది. **"ఇయ్యాక నా బూదూ వ ఇయ్యాక నస్తయీన్"** ఇయ్యాక నా బూదూలో వ్యూహ్యాన్ని రచించుమనే విషయాన్ని తెలియ జేయడమైనది. అంతేగాకా ప్రథమ స్థానమును దానికే కేటాయిస్తూ మీకు అందుబాటులో ఉన్న సౌకర్యాలన్నింటిని ఉపయోగించుకొని మీరు రచించవలసిన వ్యూహ్యాన్ని రచించుము, అలా అని దుఆను మరచి పోకూడదని, వ్యూహ్యంతో పాటు దుఆను కూడ చేయాలని తెలుపడం జరిగింది. ఒక విశ్వాసి **ఇయ్యాక నా బూదూ** అనగా మేము నిన్నే ఆరాధిస్తాము అని ఉచ్చరించిన వెంటనే అతని హృదయంలో దేవుని దయానుగ్రహములు లేకుండా అతనిని ఆరాధించుటకు నేను ఎంతటి వాడిననే ఆలోచన కల్గును. అందుకే అతడు వెంటనే **వ ఇ య్యాక నస్తయీన్** అని ప్రార్థించును. అనగా సహాయమును కూడ నీ నుండే అర్జించెదము. ఇది ఎంతో సూక్ష్మమైన విషయము. దీనిని కేవలం ఇస్లాం ధర్మము తప్ప మరే ధర్మము అర్థం చేసుకోలేదు. అందుకే ఇస్లాంలో ప్రవేశించు వారు ఈ వాస్తవమును గ్రహించి దానిని అనుసరించవలసి యుండును. అనగా వ్యూహ్యాన్ని రచించాలి, ఆపై కష్టాలను దూరం చేసుకొనుటకు దుఆలు కూడ చేస్తుండాలి, ఇతరులతో దుఆలు చేయించుకోవాలి. ఒకవేళ ఈ రెండింటిలో ఏ ఒక్కటి తేలిక పాటైనను నీ ప్రయత్నం ఫలించదు. అందుకే విశ్వాసులందరు ఈ విధానమును అనుసరించవలెను." మరల ఇట్లనిరి: " నేటి కాలంలో ప్రజలు వ్యూహ్యాన్ని మాత్రం రచిస్తుంటారు కాని దుఆల పట్ల అశ్రద్ధ చూపుతున్నారని నేను గ్రహించాను. పైగా వారు వస్తువులను ఎంతగా నమ్ముకున్నారనగా ప్రయత్నములనే దేవుళ్ళుగా భావిస్తున్నారు. దుఆ పట్ల హాస్యము చేయుచు దుఆను ఒక అనవసర వస్తువుగా పరిగణించుచున్నారు. యూరప్‌ను అనుసరించి నందున ఈ ప్రభావమంతా పడినది. ప్రపంచములో వ్యాపించుచున్న ఈ విషము చాలా ప్రమాదకరమైనది. ఈ విషమును రూపుమాపదలచి అల్లాహ్ తఆలా ఈ సంస్థను ప్రారంభించెను. ఫలితముగా ప్రపంచానికి దైవ జ్ఞానం చేజిక్కి, దుఆ యొక్క వాస్తవికత, దాని ప్రభావ శక్తి తెలియును గాకా!."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 268-269)**

దుఆకు ఎలాంటి ప్రాముఖ్యత లేదని ప్రజలు భావిస్తుంటారు. కాని అహ్మదీయులకు దుఆ యొక్క వాస్తవికతతో పాటు దాని అద్భుతాలను చూసిన అనుభావాలు ఉండవలెను. ఈ స్థాయిని ప్రతి అహ్మదీయుడు తమలో కల్పించుకోవాలి. ఈ స్థాయికి చేరుకున్న తరువాతయే అతని విశ్వాస స్థాయి పటిష్టతకు చేరుకుంటుంది. మానవుడు తాత్కాలిక దేవుళ్లను అనుసరించ కుండా తమ స్వచ్ఛమైన దేవున్ని గుర్తించి కేవలం అతని ముందే మొకరిల్ల వలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమపై అవతరించిన పవిత్ర దైవ గ్రంథమునకు అనుగుణముగా అనుసరించి వారి ఆచరణల ద్వారా మన స్వచ్ఛమైన ఆరాధ్య దైవమును గుర్తించు విధానమును, అతనిని ఆరాధిస్తూ ఫలితముగా ఉన్నత స్థాయిని పొందు విధానాలను గూర్చి మనకు తెల్పిరి. కావున మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తి స్థాయిలో అనుసరించనిదే మనకు ఈ దైవ జ్ఞానం, దుఆల వాస్తవికత అర్థం కాదు.

అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జమాఅత్ స్థాపన యొక్క ముఖ్య ఉద్దేశమును మరియు వారి అవతరణ యొక్క లక్ష్యమును గూర్చి తెల్పుచూ ఒక చోట ఇట్లు తెల్పిరి:

" ఈ జమాఅత్‌ను స్థాపించుటలో గల దేవుని ఉద్దేశము ఏమిటి?, అందుకోసం మనం ఏమి చెయ్యాలి?. అనే విషయాలు ఒకవేళ మన జమాఅత్ సభ్యులకు తెలియనిచో వారు ఆ ఈ విషయాలను తెలుసుకొనుటకు ప్రయత్నించాలి. అంతేగాకా కేవలం నామ మాత్రముగా బైఅత్ చేసి, నన్ను ఇమామ్‌గా స్వీకరించినచో మోక్షము లభించునని ఆలోచించడం కూడ తప్పిదమే అగును. అందుకే దేవుడు మన నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలియపర్చడమే సమంజసమని నేను భావిస్తున్నాను. కావున అందరు తెలుసుకోవలసినదేమనగా కేవలం నామ మాత్రముగా బైఅత్ చేసి, నన్ను ఇమామ్‌గా స్వీకరించినచో మోక్షము లభించునని భావించడం సరైనది కాదు. ఎందుకనగా అల్లాహ్ తఆలా హృదయాలను గమనించును, అతడు ఆచరణ రహిత నోటి మాటలను పట్టించుకోడు. మొక్షము కోసం పదే పదే అల్లాహ్ తఆలా చెప్పినట్లుగా ఈ విషయములను పాటించుట తప్పనిసరి. అనగా మొదట అల్లాహ్ తఆలాను స్వచ్ఛమైన హృదయముతో ఏకైక దేవుడని, అతనికి సమానులు మరొకరు లేరని భావించవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యమైన ప్రవక్తయని విశ్వసించవలెను. ప్రళయ దినము వరకు మరొక గ్రంథము లేదా శాసనము అవతరించదనే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను అల్లాహ్ తఆలా గ్రంథమని ఆచరణాత్మకముగా చూపవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అనే బిరుదును పొందిరి. అనగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొక నూతన గ్రంథము గాని, నూతన ధర్మ శాస్త్రము గాని అవతరించదు. నూతన చట్టాలు ఏమి ఉండవు. ఈ గ్రంథమే, ఈ చట్టాలే శాసించబడును. నేను రచించిన పుస్తకాలలో నా గురించి వచ్చిన ప్రవక్త, సందేశహరుడు అనే పదాల అర్థం కూడ నేను ఏదో నూతన గ్రంథాన్ని, నూతన చట్టాన్ని తీసుకవచ్చానని ఏ మాత్రం కాదు. ఆ పదాల యొక్క అర్థం ఏమనగా, అల్లాహ్ తాలా ఏదేని సమయంలో ఏ వ్యక్తినైన అవతరింప జేసినప్పుడు అతనితో దైవవాణి ద్వారా సంభాషించును, అతనికి కొన్ని సృష్టి రహస్యములను తెలియపర్చును. అందువలన ఈ భావం ప్రకారం వారికి కూడ ప్రవక్త అనే పదంను ఉపయోగించడం జరుగుతుంది. అప్పుడు ఈ అవతారుడు కూడ ప్రవక్తగా పిలువబడుతాడు. అంతేగాని అతడు ఒక నూతన ధర్మ శాస్త్రమును తీసుక వచ్చునని గాని లేదా అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం

తీసుకవచ్చిన ధర్మశాస్త్రమును రద్దుపర్చునని (నవూజు బిల్లాహ్) దీని అర్థం కాదు. పైగా ఆ అవతారునికి లభించు ఈ భాగ్యము కూడ వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛమైన మనస్సుతో, పూర్తి విధేయతతో అనుసరించడం వలనే లభిస్తుంది. అలా అనుసరించనిచో ఈ భాగ్యము దొరకదు. ప్రపంచములో పాపములు అధికమైనప్పుడు ప్రపంచీకులు విశ్వాస వాస్తవికతను గ్రహించలేక పోవుదురు. వారి వద్ద కేవలం పదాలు, గ్రంథాలు మాత్రమే మిగిలి యుండును. సారం, భావం కనుమరుగవును. విశ్వాస పటిష్టత క్షీణించిపోవును. దుష్ట ప్రభావములు, దుష్టాధిపత్యములు అధికమగును. విశ్వాస ఆకాంక్ష, అభిమానం ఉండవు. అలాంటి పరిస్థితులలో దేవుడు తన సాంప్రధాయము ప్రకారం పూర్తి విధేయతతో తన భక్తి, శ్రద్ధలలో నిమగ్నమైన తన దాసునితో సంభాషణలు జరిపి అతనిని అవతారునిగా అవతరింపజేయును. కావున నేటి కాలంలో అతడు ఈ సాంప్రధాయము ప్రకారమే నన్ను అవతరింప జేసెను. ఎందుకనగా నేటి కాలంలోనే భక్తి శ్రద్ధలతో కూడిన దైవారాధన క్షీణించి పోసాగెను. చూడడానికి ప్రజలు **లా ఇలాహ ఇల్లలాహు** ను అభిమానిస్తున్నారు, మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రవక్తగా స్వీకరిస్తున్నారు. నమాజ్‌లు సల్పుచున్నారు. ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్నారు, కాని వారిలో ఆధ్యాత్మిక ఏ మాత్రం కనిపించడం లేదు. మరోవైపు వారు సత్కార్యములకు భిన్నముగా వారు తమ ఆచరణలు కొనసాగిస్తున్నందున వారు చేయు కార్యములను సత్కార్యములని చెప్పుకోలేము. వారు కేవలం ఆచారము మరియు అలవాటు ప్రకారము మాత్రమే సత్కార్యములు చేయుచున్నారు. ఎందుకనగా వారిలో స్వచ్ఛత, ఆధ్యాత్మిక తేజస్సు లేదు. లేనిచో మరి సత్కార్యములకు లభించే శుభములు, అనుగ్రహములు వారికి ఎందుకు లభించడం లేదు?. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, స్వచ్ఛత, ఆధ్యాత్మిక తేజస్సు లేకుండా చేయు ఏ పని ఫలితమును ఇవ్వదు. ఇలాంటి ఏ సత్కార్యము ఏ విధముగాను ప్రయోజనము చేకూర్చలేవు. ఎలాంటి విపత్తులు సృష్టించని కర్మలనే సత్కార్యములందురు. సంస్కరించుకోవాలని చేయు ఒత్తిడి ఉపద్రవంను కల్గించును. అన్ని రకాల ఉత్పాదకాల నుండి పవిత్రమైనవి, స్వచ్ఛమైనవే సత్కార్యములు అనబడును. ఉత్పాదకాలు, మనస్వార్థములను కల్గి ఉన్న నమాజ్‌లు దేవునికై చేయబడినవి కావు. ఆ నమాజ్‌లు భూమి నుండి ఒక్క చేయి ఎత్తు వరకు కూడ వెళ్ళలేవు. ఎందుకనగా వాటిలో స్వచ్ఛత లేదు. పైగా అవి భక్తి శ్రద్ధలు లేని నమాజ్‌లు అనబడును. ఈ పరంపర యొక్క ఆవశ్యకత ఏమిటని అనేకులు ప్రశ్నిస్తూనే ఉంటారు. మరి కొందరు ఇలా ప్రశ్నించెదరు. మేము నమాజ్‌లు సల్పూచూ ఉపవాస దీక్షలు పూర్తి చేయడం లేదా?, ఇలాంటి ప్రశ్నలతో వారు ఇతరులలో అనుమానమును సృష్టిస్తుంటారు. కొందరు అజ్ఞానులు ఇలాంటి వారి మాటలకు మోసపోతారనడంలో కూడ ఎలాంటి సంశయం లేదు. అంతేగాకా వారితో కలసి మనము నమాజ్ సల్పుచున్నప్పుడు, ఉపవాస దీక్షను పూర్తి చేయుచున్నప్పుడు, జపములు చేయుచున్నప్పుడు (ఒక నూతన జమాఅత్‌ను స్థాపించి) మనలో విభేధాలు సృష్టించవలసిన అవసరం ఏమి వచ్చినది అని కూడ ప్రశ్నిస్తుంటారు." మరల ఇట్లనిరి: " కావున గుర్తుంచుకొనుము ఇలాంటి మాటలు కేవలం అజ్ఞానం వలన, దైవజ్ఞానం లేనందునే మాట్లాడుతారు. జమాఅత్‌ను స్థాపించు కర్తవ్యము నాది కాదు. ఒకవేళ ఈ విధముగా విభేధాలు సృష్టించినచో అది అల్లాహ్ తాలాయే సృష్టించినాడు. అతడే ఈ జమాఅత్‌ను స్థాపించెను. ఎందుకనగా విశ్వాస స్థాయి క్రమ క్రమముగా దిగ జారుతూ అధమ స్థాయికి చేరుకుంది. ఒక రకముగా అసలు విశ్వాసమే కనుమరుగైనదని చెప్పుకోవచ్చును. కావున అల్లాహ్ తాలా ఈ జమాఅత్ ద్వారా మరల స్వచ్ఛమైన విశ్వాస స్ఫూర్తిని నింపాలని కోరుకున్నాడు. ఇలాంటి పరిస్థితులలో వారి ఆరోపణలు అర్థరహితమైనవి, నిర్ధాకరమైనవని చెప్పుకోవచ్చును. కావున ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇలాంటి సంకోశం మీలో ఏ ఒక్కరి హృదయంలో కూడ రాకూడదు. ఒకవేళ శ్రద్ధతో పరిశీలించినచో ఇలాంటి అనుమానములు ఏ మాత్రం తలెత్తవు. శ్రద్ధగా పరిశీలించక పోవడం వలనే అనుమానములు రేకెత్తును. వారు కేవలం బాహ్యా స్థితిగతులను దృష్టి యందుంచుకొని అనేక మంది ముస్లింలు ఉన్నారు కదా! అని సమాధానం ఇస్తుంటారు. ఇలాంటి అనుమానాల వలన మానవుడు త్వరగా నాశనమగును." మరల ఇట్లనిరి: "ఇలాంటి అనుమాన పూరిత ఉత్తరాలను నామ మాత్రముగా మన జమాఅత్‌లో ఉన్న కొందరు నాకు వ్రాస్తుంటారు. పైగా ఇతర ముస్లిం ఉన్నారు, వారు నమాజ్‌లు చేస్తుంటారు, కలిమాను పఠిస్తుంటారు, ఉపవాస దీక్షను కొనసాగిస్తుంటారు. సత్కార్యములు చేస్తుంటారు. సత్కార్యాల వలే కనిపిస్తుంటారు. అలాంటప్పుడు మరొక నూతన జమాఅత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించగా మా వద్ద సమాధానం లేదని వారు మనో ధైర్యమును కోల్పోవుతుంటారు." మరల వారిట్లు తెల్పిరి: " వీరు మన జమాఅత్‌లో ఉన్నప్పటికి ఇలాంటి అనుమానములను, ఆరోపణలను వినగానే ఆందోళన చెందుతూ వీటికి మా వద్ద సమాధానం లేదు, మేము ఏం చేయాలని ఉత్తరాలు వ్రాస్తుంటారు. ఇలాంటి ఉత్తరాలు చదివినచో వ్రాసిన వారిపై విచారం, దయా కల్గుతుంది. ఎందుకనగా వారు ఇంత వరకు మన లక్ష్యమును, ఉద్దేశమును గ్రహించలేక పోయిరి. వారు కేవలం ఇతరులను ఆచార పరంగా ఇస్లాం సాంప్రధాయాలను, దైవా దేశాలను పఠించడంను చూస్తుంటారు. వాస్తవానికి వాటిలో ఏ మాత్రం భక్తి భావం ఉండదు. అందు వలనే వారి మాటలు, వారు రేకెత్తించిన అనుమానములు మంత్రము వలే పని చేస్తుంటాయి. పాపముల నుండి కాపాడు స్వచ్ఛమైన విశ్వాసమును పున: స్థాపించడం కోసం వచ్చామని వారు ఆలోచించరు. ఈ ప్రత్యేకత కేవలం ఆచారం, అలవాటు ప్రకారముగా నడుచుకొను వారిలో ఉండదు. వారి దృష్టి కేవలం బాహ్యంపైనే ఉండును. వాస్తవికతపై ఉండదు. వారి చేతిలో కేవలం పొట్టు మాత్రమే గలదు. సారం లేదు. "

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 235-239)**

అల్లాహ్ తఆలాతో నిజమైన సంబంధము ఏర్పరచుటయే వారి అవతరణ ఉద్దేశమైనచో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును గుర్తింపజేయ దలచినచో, పవిత్ర ఖుర్ఆన్ అధికారమును ఏర్పాటు చేయదలచినచో వారిని విశ్వసించే మనము మన విశ్వాస, ఆచరణ స్థితులను అందుకు తగిన విధముగా చక్కదిద్దుకోవలసిన అవసరమున్నది. కేవలం బాహ్యముగానే చూడకూడదు. ఇతర ముస్లింలు కూడ మన వలే ఉన్నారు, వారు కూడ నమాజ్‌లు చేస్తున్నారు, ఉపవాసాలు ఉంటున్నారు ఎలాంటి భేదం కనిపించడం లేదు కదా అని ఆలోచించ కూడదు. ఒకవేళ మనకు ఏ విధమైన భేదం కనిపించనిచో అందుకు మనము విచారించుకోవాలి. మన ఆరాధనలలో, మన దురూద్ పంపు విధానంలో, మనము చేయు దైవ స్మరణలలో తప్పక ప్రత్యేకత ఉండవలెను. మనం చేస్తున్నటు వంటి మానవ సేవ మనస్ఫూర్తితో చేయినదై ఉండవలెను. ఇవన్ని మనకు ఇతరులలో కనిపించని స్థాయిలో ఉండవలెను.

మన బైఅత్ వాస్తవానికి తగ్గట్లుగా ఉన్నదా? లేక కేవలం నోటి మాటలేనా? అని మనము సరిచూసు కోవలెను. మనము అల్లాహ్ తఆలాను ఏకైక దైవంగా, అతనికి సమానముగా మరొకరు లేరని భావించుచు మన

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ప్రార్థనలు అతనికి అంకితం చేస్తున్నామా? లేదా? అని కూడ గమనించవలెను. ఐదు పూటలు నమాజ్‌లు చేయు వారు ఎందరు  మనకు కనిపించెదరు, కాని వారి నమాజ్‌లు భక్తి శ్రద్ధలతో, ఏకాగ్రతతో చేయు నమాజ్‌లు కావు. ఐదు పూటలు నమాజ్ చేయని వారు చాలా అహ్మదీయులున్నారు. నాతో భేటి అయినప్పుడు కొందరు అమ్మదీయులు నమాజులు చదివేలా దుఆ చేయగలరని అభ్యర్థిస్తుంటారు. వాస్తవానికి ఇదొక ప్రాథమిక సూత్రం. ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ప్రతి విశ్వాసి కర్తవ్యము. ప్రతి ముస్లిం కర్తవ్యము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన తరువాత ఎంతో ఉత్సాహము, ఆసక్తితో నమాజులు సలుపవలెను. నమాజులు చేయకుండా మేము నమాజులు చేసేందుకు దుఆ చేయగలరని అనుట విడ్డూరం. నమాజులు చదవడం లేదనే భావన కల్గినప్పుడు ఏదో ఒక ఉపాయము ఆలోచించవలెను, స్వయముగా ప్రయత్నించవలెను. స్వతహాగా ప్రయత్నము, దుఆ ఎందుకు చేయరు. **ఇయ్యాక నాబుదు వ  ఇయ్యాక నస్తయీన్** అన్నప్పుడు నోటితో మాత్రమే ఉచ్చరించే బదులు మనస్ఫూర్తిగా ఉచ్చరిస్తూ ఎందుకు ఆచరించరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన ప్రకవ్తగా నమ్మినప్పుడు, వారి ప్రతీ కర్మ మనకు ఆదర్శ ప్రాయమే. ప్రార్థనలతో పాటు వారి సద్గుణములు కూడ మనకు ఆదర్శమే. సామాజిక సంబంధములు గలవు. కుటుంబ సంబంధములు గలవు. భార్యలతో గొప్ప ప్రవర్తనల ఉదాహరణను మనకు వారు చూపించారు. కాని గృహములలో పీడనమును సృష్టించేవారు చాలా మంది యున్నారు. వారి మనోభావాలను గుర్తించాలని వారు మనకు సూచించారు. పిల్లలతో అనురాగముతో ప్రవర్తించవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిరి. ఇతరుల భావాలను కూడ గౌరవించాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలిపిరి.  వివాదములు, జగడముల నుండి దూరముండవలెనని వారు మనకు సూచించి, నేర్పించి, తమ ఆచరణతో తెలిపిరి. న్యాసములో అవినీతికి పాల్పడకూడదని వారు గట్టిగా బోధించిరి. ఈ విషయం ఇస్లాం బోధనలో కూడ గలదు. వారు మనకు చేసి కూడ చూపించిరి. పరిస్థితులు ఎలా యున్నా నిరాడంబరత చూపవలెను. సత్యపు గొప్ప విలువలను స్థాపించవలెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ప్రవర్తనలో ఉత్తమ ఆదర్శమును చూపిరి. మనము వాస్తవముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన ప్రవక్తగా నమ్మినచో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను వారి శిష్యరికంలో వచ్చిన ఇమామ్‌గా నమ్మినచో మనము మన కర్మలను, మన ప్రార్థనల విలువలను ఉన్నత స్థాయికి చేర్చవలెను. పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములను చూచి దాని మంచి చెడు ఆదేశములను మనము గమనించి ఏ ఏ సత్కార్యములను మనము చేయుచున్నాము, వేటిని మనము చేయడం లేదని, ఏ ఏ పాపములను మనము వీడుచున్నాము, వేటిని మనము వీడడం లేదో చూసుకోవలెను. హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం స్థాయిని, ప్రకటణను సరిగ్గా అర్థము చేసుకోవలసిన అవసరం గలదు.

ఈ కాలము ప్రపంచమును అల్లాహ్ తఆలా నుండి దూరముగా తీసుకెళ్లినది. ప్రగతి పేరున వచ్చే ప్రతి దినము దూరము తీసుకెళ్లుటకు ఒక క్రొత్త ప్రయత్నము చేయుచున్నది. నేడు అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పాటు చేసుకొనుటకు, అల్లాహ్ జ్ఞానము పొందుటకు ప్రయత్నించుట ఒక అహ్మదీయుని కర్తవ్యము. పొడిచే ప్రతి పొద్దులో ఈ జ్ఞానములో ప్రగతి చెందవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల  ప్రేమాభిమానంను కేవలం నోటి మాటలతో, నినాదాలతో మాత్రమే కాకుండా వారి గొప్ప ఆదర్శమును అనుసరిస్తు వారిపై ప్రేమాభిమానాన్ని చాటుకోవలెను. వారి పేరున నినాదాలు చేస్తూ ఆ తరువాత దౌర్జన్యము కూడ వారి పేరున చేయడం సబబు కాదు. కాని నేటి ముస్లిముల పరిస్థితి ఇటులనే ఉన్నది. అనేక సంస్థలు ఏర్పాటైనవి. ముస్లిం ప్రభుత్వములు, సంస్థలు కూడ ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరున హింసకు పాల్పడుచున్నవి. సర్వ లోకాలకు కారుణ్యమూర్తిగా అవతరించిన ఆ దయాసాగరున్ని తమ కర్మలతో హింసకు గురి చేయుచున్నారు. కాని వీరి ప్రయత్నములు సఫలము కాలేవు. అందుకే ఈ కాలములో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వచ్చిరి. ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచానికి చూపుటకు మనము ప్రయత్నము చేయుచు పోవుచున్నాము. ఈ నిజమైన చిత్రమును చూపుటకు మనము వారి ప్రతీ ఆదర్శమును ఆచరించుటకు కృషి చేయవలెను. పవిత్ర ఖుర్ఆన్ అధికారమును అవలంభించుటకు ప్రయత్నించవలెను. మన ప్రతి కర్మ సత్కర్మలలో చేరాలని అనుక్షణం ప్రయత్నించవలెను. మనము ప్రతి క్షణం షైతాన్ నుండి దూరముండుటకు, కారుణ్యమూర్తికి సమీపించుటకు ప్రయత్నిస్తుండవలెను. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు ఇతరులు కూడ నమాజ్ చేస్తారు, కాని వారి నమాజులు ఆకాశానికి చేరక భూమిపైనే ఉండిపోతాయి. వినమ్రత లేని నమాజుల పట్ల ఆకాశముపై ఉన్న అల్లాహ్ తఆలాకు ఎలాంటి ఆసక్తి లేదు. ఎందుకనగా వాటిలో ప్రపంచపు ఆలోచనలు గలవు. ఇలాంటి నమాజ్‌లే నాశనానికి గురి చేయును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశము, వారి హెచ్చరికలు మనలో ఆలోచనలను, ఆవేదనను రేకెత్తించాలి, వారి బైఅత్ పరంపర వాస్తవమును గ్రహించునవి కావలెను.

నిజమైన నమాజ్‌లను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరొక చోట ఇట్లనిరి.

“అల్లాహ్ తఆలాతో నిజమైన, పవిత్ర సంబంధము ఉన్నప్పుడే, అల్లాహ్ తఆలా ప్రీతి, విధేయతలో లీనమైనప్పుడే, ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చినప్పుడే, అల్లాహ్ తఆలా మార్గములో ప్రాణమిచ్చుటకు, మరణించుటకు సిద్ధమైనప్పుడే నమాజులు నిజమైనవని అనిపించుకొనును. ఈ స్థితి మానవునిలో ఏర్పడినప్పుడు అతని నమాజ్ నిజమైన నమాజ్ అనబడును. కాని ఈ స్థితి మానవునిలో ఏర్పడనంత వరకు, నిజమైన వినమ్రత, విశ్వసనీయత ఉదాహరణ చూపనంత వరకు అతని నమాజులు, ఇతర కర్మలు ఎలాంటి ప్రభావము చూపవు.” మరల ఇట్లనిరి: “ ఎంతో మంది ప్రజలు పుణ్యాత్ములుగా, సత్పుర్షులుగా పేర్కొనబడుతారు. కాని వాస్తవానికి దేవుని


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ـ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ـ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ـ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027



**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

దృష్టిలో వారు అవిశ్వాసులు గానే ఉందురు. అందుకే ఒకవేళ ప్రపంచ దృష్టిలో ఒకరు అవిశ్వాసుడని పిలిపించుకున్నను దేవుని దృష్టిలో అతడు విశ్వాసుడైనచో అతడే స్వచ్ఛమైన విశ్వాసుడు, సత్పురుషుడనబడును. వాస్తవానికి స్వచ్ఛమైన విశ్వాసంను తీసుకరావడం, దేవునితో స్వచ్ఛమైన అనుబంధమును ఏర్పర్చుకొని విధేయతను ప్రదర్శించడం కష్టమైన పనియే. కాని మానవుడు స్వచ్ఛమైన విశ్వాసాన్ని కల్గి ఉన్నప్పుడు అతనికి ఎన్నో సంకేతాలు చూపించబడును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక స్వచ్ఛమైన విశ్వాసున్ని గూర్చి పేర్కొనబడిన చిహ్నములన్నియు అతనిలో కనిపించును. ఆ చిహ్నాలలో ఒక చిహ్నము ఏమనగా, మానవుడు ఏ విధముగానైతే ఒక పాము తన కుబుసంను వీడి బయటకు వచ్చునో అదే విధముగా తాను ప్రపంచమును త్రొక్కిపెట్టి దాని నుండి పూర్తిగా దూరముగా ఉన్నచో అనగా తన మనో వాంచలన్నింటిని అణచివేసుకొని తనను తాను నిలద్రొక్కుకున్నచో అప్పుడే అతడు సంపూర్ణ విశ్వాసుడు అనబడును. అప్పుడు అతనిలో సంపూర్ణ విశ్వాస లక్షణాలు కనిపించును. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **ఇన్నల్లాహ మఅల్లజీన అత్తఖౌ వల్లజీన హుమ్ ముహ్‌సినీన్.** (అన్నహల్: 129) అనగా నిస్సందేహముగా అల్లాహ్ తాలా నిష్టాపరత గల వారితోనే గలడు. మరియు నిష్టా పరతను మించి కూడ ఆచరించు వారితో అనగా ఉపకారులతో కూడ (ఉండును).

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 240-241)**

మరల నిజమైన పుణ్యమును గూర్చి తెలుపుచు వారిట్లనిరి:

"అతి సూక్ష్మ చెడు మార్గముల నుండి దూరముండుటను కూడ దైవభీతి అందురు. నేను సత్కార్యుడను, నేనెవరి ధనమును వృథా చేయలేదు, దోచుకోలేదు, దొంగతనానికి పాల్పడలేదు, చెడు చూపు చూడలేదు, వ్యభిచారము చేయలేక పోవడమే పుణ్యము కాదు. ఇటువంటి పుణ్యము జ్ఞాని దృష్టిలో హాస్యాస్పదం. ఎందుకనగా అతడీ పాపములు చేసినచో అనగా దొంగతనము, దోచుకొనుట, వ్యభిచారము చేసినచో శిక్షకు గురి అగును. కనుక జ్ఞాని గౌరవించదగ్గ పుణ్యము ఇది కాదు. ప్రజా సేవ చేయుట, అల్లాహ్ తఆలా మార్గములో సంపూర్ణ సత్యము, విశ్వసనీయతను ప్రదర్శించుచు, అతని మార్గములో ప్రాణము త్యాగము చేయుటకు సిద్ధమగుటయే నిజమైన పుణ్యము. అందుకే ఇట్లనెను. **ఇన్నల్లాహ మఅల్లజీనత్తఖౌ వల్లజీన హుమ్ ముహ్‌సినూన్.** అనగా పాపముల నుండి దూరముంటూ పుణ్యములు చేసినవారి వెంటనే అల్లాహ్ తఆలా ఉండును. పుణ్యములు చేయకుండా కేవలం పాపముల నుండి దూరముండుట మాత్రమే విశిష్టత కాదని నిశ్చయముగా గుర్తుంచుకొనుము. మానవులలో ఏనాడు ధనమును వృథా చేయని వారు, దోచుకోని వారు, దొంగతనానికి పాల్పడని వారు, చెడు చూపు చూడని వారు, వ్యభిచారము చేయని వారు అనేకులు గలరు. అయినా కూడ వారు ఏనాడు దేవుని మార్గములో స్వచ్ఛతతో కూడిన విధేయతను ప్రదర్శించలేదు. లేదా మానవ జాతికి ఏ విధముగాను సహాయం అందించలేదు. ఇలాంటి ఏ పుణ్య కార్యములు వారు చేయలేదు. ఇలాంటి పనులు చేయకున్నను తనను తాను పుణ్యాత్ముడిగా భావించుకొను వారు మూర్ఖులు అనబడుదురు. ఎందుకనగా అవి చెడు మార్గాలు. కేవలం ఈ కర్మలకే వారు దైవజనులుగా గుర్తించబడరు. చెడు మార్గమును అవలంభించిన వారు, దొంగతనం చేసినవారు, మోసం చేసినవారు, లంచం తీసుకునే వారు దేవుని చట్టం ప్రకారం ఈ ప్రపంచములోనే శిక్షించబడుదురు. అతడు శిక్షింపబడనంత వరకు మరణంను పొందలేడు. కేవలం చెడును వీడుటయే సత్కార్యమనిపించుకోదు. దైవభీతి అతి సూక్ష్మ మార్గముల ద్వారా లభించును. అందుకు ఉదాహరణ ఈ విధముగా చెప్పుకోబడును. రుచికరమైన భోజనమును వడ్డించుకొనుటకై ఒక పాత్రను శుభ్రపర్చుకున్నచో, ఆ పాత్రలో భోజము వడ్డించకున్నను అతని ఆకలి తీరుతుందా?. ఎన్నడు తీరదు. ఆ ఖాళీ పల్లెము ఆకలి తీర్చగలదా? తీర్చలేదు. అదే విధముగా నిష్టాపరతను కూడ భావించుకొనుము. దైవభీతి అనగా మనోవాంచల కోరికలను పూర్తిగా కడిగి వేయడం."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 241-243)**


కావున పాత్రను శుభ్రపర్చుకొని అందులో సత్కార్యపు భోజనమును వడ్డించుకొని తృప్తిగా ఆరగించినచో ఆ చర్యయే మానవున్ని దేవుని సామీప్యంనకు చేర్చుతుంది, అతని ప్రీతిని పొందుటకు అర్హుడుని చేస్తుంది.

పెద్ద పాపములలో అబద్ధము కూడ ఒక పాపము. దీని నుండి దూరముండాలని సూచించుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి: "నేను గమనించితిని. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వేల ఆదేశములు గలవు. వాటిని పాటించరు. చిన్న చిన్న విషయములలో అవిధేయతకు గురవుతారు. మనము చూచుచున్నట్లు కొందరు దుకాణాదారులు అబద్ధమాడుతారు, కొందరు కల్పిత అబద్ధములాడుతారు. వాస్తవానికి అల్లాహ్ తఆలా దీనిని అపవిత్రముతో జోడించెను. కాని కల్పిత స్థితులను చెప్పుటకు వెనుకాడని చాలా మందిని చూడవచ్చును. పైగా దానిని పాపమని కూడ భావించరు. హాస్యము కొరకు కూడ అసత్యమాడుతారు. అసత్యమును అన్ని విధాలా వీడనిదే మానవుడు సత్యవంతుడని అనిపించుకోలేడు."

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 120)**

క్షమాగుణం కూడ ఒక గొప్ప సద్గుణము. యదార్థమేమనగా దీని వలన మానవుడు అనేక వివాదములు, జగడముల నుండి దూరముండును. ప్రపంచమును కూడ రక్షించును. ఈ విషయమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి:

" జమాఅత్‌లో పరస్పరం కలహాలు అధికమైనట్లు నేను చూచుచున్నాను. సాధారణమైన విషయాలకు కూడ ఒకరు మరొకరి గౌరవముపై దాడులు చేయుచున్నారు. తమ సోదరునితో వివాదములు ఆడుదురు. ఇది చాలా హేయమైన చర్య. ఇలా వ్యవహరించ రాదు. వారిలో ఒకరు తమ తప్పును అంగీకరించినచో ఏమి జరుగును?. కొందరు చిన్న చిన్న విషయాలకే ఇతరులను అవమానించనిది నిద్ర పోరు. ఇలాంటి చర్యల నుండి తప్పక దూరముండవలెను. దేవుని ఒక నామము రహస్యముగా యుంచువాడు. అలాంటప్పుడు ఒకరు తమ సోదరునిపై ఎందుకు కరుణ చూపరు. తన సోదరుని గౌరవము, మర్యాదను రక్షించుటకు అతన్ని ఎందుకు క్షమించడు. నేనొక చిన్న పుస్తకములో ఇట్లు వ్రాసి యున్నట్లు చదువితిని. ఒక రాజు ఖుర్‌ఆన్ వ్రాసేవాడు. ఈ సూక్తి తప్పుగా వ్రాశారని ఒక ముల్లా సూచించెను. ఆ సూక్తిపై రాజు గోళాకారము గీచి ఇది తొలగించబడునని చెప్పెను. అతడు వెళ్లిపోయిన తరువాత ఆ గోళాకారమును తుడిచివేసెను. ఇలా ఎందుకు చేశారని ఆ రాజును ప్రశ్నించగా, ఇట్లు సమాధానం ఇచ్చెను. వాస్తవానికి అతడు పొరబడినాడు. కాని నేను అతని మనశ్శాంతి కోసం ఆ సూక్తి చుట్టు గోళాకారమును గీచితిని." మరల వారిట్లు తెల్పిరి: " ఇతరుల తప్పిదాలను చూపుతూ ప్రచారం చేయడం చాలా చెడ్డ అలవాటు. ఇటువంటి



విషయముల వలన మనసు చెడిపోవును. దీని నుండి దూరముండవలెను. ఈ విషయములన్నియు దైవభీతికి చెందినవి. బాహ్యాంతర విషయములలో దైవభీతిని అవలంభించిన వ్యక్తి దేవదూతలలో పరిగణింపబడును. ఎందుకనగా అతనిలో ఎలాంటి దుష్టత్వము మిగిలి యుండదు. దైవభీతిని పొందుము. దైవభీతి తరువాతనే అల్లాహ్ తఆలా శుభములందును. ధర్మబద్ధుడు ప్రాపంచిక ఆపదల నుండి రక్షింపబడును. దేవుడు వారిని రక్షించును. ఈ విధానాన్ని అనుసరించనంత వరకు ఎలాంటి ప్రయోజనం పొందలేరు. ఇలాంటి వారు నా బైఅత్ నుండి కూడ ఎలాంటి ప్రయోజనంను పొందలేరు. దౌర్జన్య తత్వం తనలో ఉన్నప్పుడు ప్రయోజనం ఎలా పొందగలడు. ఒకవేళ అదే ఉద్రేకం, గర్వము, తొందర పాటు, కల్పితము, కోపగించుకోవడం వంటి ఇతరులలో ఉండే లక్షణాలు తమలో ఉన్నచో మరి ప్రత్యేకత ఎలా లభించును?. సత్పుర్షుడు ఒక్కడే ఉన్నను ఒక గ్రామము మొత్తము అతని నుండి అద్భుతములను చూసును. దైవభీతితో సత్కార్యములను అవలంభించు సత్పుర్షునిలో దైవ గాంభీరం ఉట్టిపడును. ఇతడు దైవజనుడనే భావం ఇతరుల హృదయాలలో ఏర్పడును. దేవుని నుండి అవతరింప బడిన వారికి దేవుడు తన ఘనత నుండి కొంత భాగము నిచ్చును. పుణ్య మార్గముది కూడ ఇదే విధానం. చిన్న చిన్న విషయాలకే తమ సోదరులకు బాధ కల్గించడం మంచి పద్ధతి కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ లక్షణాలు గలవారు. నేటి కాలంలో వారి సుగుణాలనే అల్లాహ్ తాలా మనకు ఆదర్శప్రాయమని తెలియజేసెను. కావున నేటి కాలంలో ఇంకా కౄరత్వం ప్రదర్శిస్తున్నచో అంతకు మించిన దురదృష్టం మరొకటి ఉండునా?. అందుకే ఇతరులను నిందించకుము, ఎందుకనగా కొన్ని సందర్భాలలో ఇతరులను నిందించినప్పుడు ఆ నిందించిన లక్షణాలు అతనిలో లేనిచో అవి తిరిగి నిందించు వారిపైనే పడును. ఒకవేళ ఏదేని లోపము అతనిలో నిజముగా ఉన్నచో అతని వ్యవహారమును దేవుడు చూసుకొనును. తమ సోదరులపై వెంటనే అపవిత్ర నిందలు మోపు అలవాటు చాలా మందికి గలదు. ఈ విషయముల నుండి దూరముండుము. ప్రజలకు లబ్ధి చేకూర్చుము. తమ సోదరులతో సానుభూతి చూపించుము. పొరుగువారితో సత్ప్రవర్తనతో వ్యవహరించుము. తమ సోదరులతో మంచిగా వ్యవహరించుము. అన్నిటి కంటే ముందు అన్యారాధన నుండి దూరముండుము. ఎందుకనగా ఇది దైవభీతికి గీటురాయి."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 341-344)**

తమ సోదరుల తప్పిదాలను చూసినచో ఏ విధముగా నడుచుకోవాలి అనే విషయమును తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

" సంస్కరణ, దైవభీతి, సద్గుణము, ప్రవర్తనలను చక్కదిద్దు కోవలెను. నా జమాఅత్ సభ్యులను చూసినచో నాకు చాలా బాధ కల్గుతుంది. ఎందుకనగా వారు చిన్న చిన్న విషయాలకే తగువులాడు కొంటున్నారు. ఒక సమావేశంలో ఒకరిని ఉద్దేశించి అతడు తెలివి లేనివాడు అనడం కూడ పొరపాటుయే. ఒకవేళ ఏ సోదరునిలోనైన ఏదేని చెడు లక్షణము ఉన్నచో అతనిని దాని నుండి కాపాడమని అల్లాహ్ తాలాతో దుఆ చేయుము. అంతేగాని దానిని గూర్చి ఇతరులకు తెలియజేయకుము. ఎవరి కుమారుడైన ఏదేని తప్పుడు పని చేసినచో అతనిని జారవిడుచుకోరు. పైగా అతనిని ఒక రహస్య శిభిరంలోకి తీసుకెళ్ళి నీవు చేయుచున్న పని సరైనది కాదు. దానిని వదిలి వేయుము అని అతనికి నచ్చజెప్పును. కావున మీరు ఏ విధముగా మీ పుత్రులతో సున్నితముగా, మృదుత్వంతో, జాగ్రతగా వ్యవహరించెదరో అదే విధముగా మీ సోదరులతో కూడ వ్యవహరించుము. ప్రవర్తనలు సరిగా లేని వారి విశ్వాసంను గూర్చి నాకు ఆందోళన గలదు. ఎందుకనగా అతనిలో ఒక రకమైన గర్వము గలదు. ఒకవేళ అతనిని దేవుడు ఇష్టపడనిచో అతని జీవితం నాశనమగును. అతని స్వీయ ప్రవర్తనల శైలి ఈ విధముగా ఉన్నచో ఇతరుల తప్పిదాలను గూర్చి ఆలోచించవలసిన అవసరం ఎందుకు?." మరల వారిట్లనిరి: " అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను: " మీ తప్పిదాలను విడిచి పెట్టి, ఇతరుల తప్పిదాలను అన్వేషించకుము. ముందుగా మీరు మీ తప్పిదాలను సరిచేసుకొనుము. స్వయముగా తాము ఈ వ్యవహారములో సరిగా ఉండరు. అందుకే వారు ఈ సూక్తికి అనుగుణముగా మారుతారు. అనగా **లిమా తఖూలూన మాలా తఫ్అలూన్** అనగా మీరు ఆచరించని పనులను గూర్చి ఎందుకు ఆదేశించెదరు."

**(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 368-369)**

ఆవేశంనకు లోనయ్యేవారు సాఫల్యమునకు, సహకారములకు దూరమైపోవుదురు. సహాయము నుండి కూడ దూరమైపోవుదురు. కోపిష్టిలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

" గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటనగా, కఠినత్వంను ప్రదర్శించు వారి నుండి, కోపగించుకొను వారి నుండి వివేకం దూరగును. తమ ప్రత్యర్థుల కన్న ముందుగా ఆవేశంనకు గురైై తనను తాను నిగ్రహించుకోలేని వ్యక్తి హృదయం కూడ వివేకంను కోల్పోవుతుంది. అడ్డు, అదుపు లేని నోరు, చెడు ఆలోచనలు గల వారి నుండి మృదు స్వభావం దూరము చేయబడును. ఆవేశం, వివేకం రెండు ఏకం కాలేవు. కోపిష్టి వ్యక్తి మందపు ఆలోచనలను కల్గి, అర్థ రహితముగా వ్యవహరించును. అతనికి ఏ విషయంలో కూడ సఫలత, సాధికారత లభించదు. ఆవేశం సగం పిచ్చితనానికి నిదర్శనం. ఈ ఆవేశం అధికమైనచో పిచ్చి కూడ ముదిరి పోవును. అందుకే మన జమాఅత్ సభ్యులు అన్ని రకాల చెడు అలవాట్ల నుండి దూరముండ వలెను. మొదలుతో, కాండముతో సంబంధము కుదుర్చుకోలేని కొమ్మ ఎన్నడు ఫలములను ఇవ్వదు. అందుకే ఒక్కసారి మీరు ఆలోచించండి!. మీరు నా లక్ష్యమును అర్థం చేసుకోకుండా, నా బైఅత్ నిబంధనలను అనుసరించకుండా ఉన్నచో అల్లాహ్ చేసిన వాగ్దానాలకు ఏ విధముగా మీరు వారసులగుదురు.?"

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 126-127)**

కావున మరల తెల్పునదేమనగా వాగ్దానాలకు అర్హులు కావాలన్నా, వారి (అ) దుఆల నుండి ప్రయోజనం పొందాలన్న ఒకవేళ ఎవరిలోనైన ఏవేని చెడు అలవాట్లు ఉన్నచో వాటిని చక్క దిద్దుకొనుము. నేడు ఇక్కడి జల్సాలో కూడ అనేకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల నుండి ప్రయోజనం పొందాలనే సంకల్పంతోనే వచ్చారు. కాని వారి ప్రవర్తనలు సరిగా లేనిచో దుఆల నుండి ఏ విధముగా ప్రయోజనం పొందెదరు. ఈ విషయాన్ని స్వయముగా వారే తెల్పినారు.

ఆవేశం కాకుండా ఏ స్థితిలో మానవుడు ఉండాలి అనే విషయంను గూర్చి వారు అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి.

" మీ ఆవేశం వలన ఈ జమాఅత్‌కు ఏదేని చెడు జరుగ కుండా లేదా ఇతరులకు కష్టము కల్గించు ఏదేని వ్యాజ్యము గాని జరుగకుండా చూసుకొనుము. ప్రవక్తలందరిని దూషించడం జరిగింది. ఇది ప్రవక్తల సాంప్రధాయం. మేము ఆ సాంప్రధాయం నుండి ఎలా దూరముండగలము?. కావున మీరు కోపాన్ని అణిచివేసుకునే వారలుగా కమ్ము, మీకు అసలు కోపగించుకునే శక్తియే లేదనే విధముగా ఉండగలరు. జాగ్రతగా వినండి. ఏ మాత్రం అంధాకారపు ఆనవాళ్ళు ఉన్నను వెలుగు సోకదు. వెలుగు, అంధాకారము రెండు ఏకం కాలేవు. వెలుగు వచ్చినచో అంధాకారము మాయమగును. అందుకే నీవు నీ శక్తులన్నింటిని దేవుని విధేయతలో ఖర్చు

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2017 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశములు 13,14,15 అక్టోబర్ తేదీలలో (శుక్రవారము, శనివారము, ఆదివారము) జరుగును.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు అన్ని ఉపశాఖల స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

చేయుము. కుళ్లిన తమలపాకును ఏరి పారేసినట్లుగా మీలో గల లోపాలను కూడ మీ నుండి దూరం చేసుకొనుము. మీ సామార్థ్యములన్నింటని సంస్కరించుకొనుము. పుణ్య కార్యము తల పెట్టినను, అట్టి కార్యములో చెడు కలిసి ఉండు నట్లుగా వ్యవహరించకుము. ప్రాయశ్చిత్తము చెందుము, పరితాపం చేయుము. ఎల్లప్పుడు దుఆలు చేయుము."

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 128)**

మరల ఇట్లనిరి:

" మన విజయానికి దోహదపడు ఆయుధం కేవలం ప్రాయశ్చిత్తం, క్షమాపణ ఆర్జించడం, ధార్మిక విజ్ఞానాన్ని పెంచుకోవడం. దేవుని వైభవమును దృష్టియందుంచుకొని ఐదు పర్యాయములు నమాజ్‌లు సల్పుము. దుఆలు ఆమోదింపబడుటకు నమాజ్ తాళం చెవి వంటింది. నమాజ్ సల్పుచున్నప్పుడు తప్పకుండా దుఆలు చేయుము. ఏ మాత్రం అశ్రద్ధ చూపకుము. దేవుని హక్కులు చెల్లించు విషయంలో గాని, అతని దాసుల హక్కులను చెల్లించు విషయంలో గాని ఏవేని లోపాలు ఉన్నచో వాటిని సరిచేసుకొనుము. "

**(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 303)**

ఈ విలువలను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! వారి బైఅత్‌లో చేరిన తరువాత వారి అవతరణ ఉద్దేశమును అర్థము చేసుకొనువారమగుదుము గాక, దానిని పూర్తి చేయువారమగుదుము గాక! తమ సర్వ శక్తులను ఒడ్డి తమ ప్రతిభను ఉపయోగించు వారమగుదుము గాక! ఈ వాస్తవికతను ప్రపంచానికి తెలియజేయు వారమగుదుము గాక!

ఈ జల్సా రోజులలో రహదారుల వెంట తిరుగకుండా జల్సాలో పాల్గొని జల్సా కార్యక్రమాలను శ్రద్ధగా ఆలకించండి. ఉపన్యాసములన్నింటిని శ్రద్ధగా ఆలకించండి. ప్రతి ఉపన్యాసం ఏదో ఒక విధముగా విజ్ఞాన, సిద్ధాంత, ఆధ్యాత్మిక పరమైన అభివృద్ధికి దోహద పడుతుంది. ఏదేని అత్యవసర సమయాలలో కాకుండా మిగిత సమయమంత అటు ఇటు తిరగకుండా అతిథులు జల్సా ప్రాంగణంలో కూర్చొను ఏర్పాట్లు క్రమశిక్షణ శాఖవారు చేయవలెను. జల్సా వినుటకు రావలెను. అందుకు ప్రయత్నించవలెను. అదే విధముగా జల్సాలో పాల్గొను వారందరు, మరియు డ్యూటీలు చేయు వారందరు పరస్పరం సహకరించుకోగలరు. పార్కింగ్, స్కానింగ్ వంటి చోట్ల క్యూ అధికముగా ఉండును. భోజనం సమయంలో కూడ రద్దీ అధికముగా ఉండును. ఫలితముగా కొంత వరకు ఇబ్బంది కల్గవచ్చును. అదే విధముగా మరుగు దొడ్లు, వాటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడు పరిశుభ్రముగా ఉంచాలి. కేవలం పారిశుద్ధ కార్మికులే పరిశుభ్రము చేయాలని చూడకుండా స్వయముగా పరిశుభ్రము చేయగలరు. స్వచ్ఛత, పరిశుభ్రత విశ్వాసంలో సగ భాగం.

**(సహీ ముస్లిం కితాబు త్తహారత్, బాబ్ ఫజలుల్ వజూ హదీస్ 534)**

అదే విధముగా సేవకులు ప్రతి ఒక్కరితో సంతోషముగా వ్యవహరించుము. పరిస్థితులు ఏ విధముగా ఉన్నా కూడ తమ నడవడిక వలన ఇతరులపై చెడు ప్రభావం పడకూడదు. ఎల్లప్పుడు చిరునవ్వు చెందిస్తూ సేవలు అందించవలెను. జల్సాలో పాల్గొనువారు, డ్యూటీలు చేయువారు తమ చుట్టు ప్రక్కల పరిసరాలను క్షుణ్ణముగా పరిశీలించగలరు. సెక్యూరిటి విషయంలో చాలా జాగ్రతలు తీసుకోవలెను. నేటి పరిస్థితులలో ఈ జాగ్రత తప్పనిస రి. ప్రత్యేకించి ఈ రోజులలో అధికముగా దుఆలు చేయగలరు, దైవ ద్యానంలో ఉండగలరు. తమకోసం దుఆ చేసుకోగలరు. జమాఅత్ కోసం దుఆలు చేయగలరు, అదే విధముగా ముస్లిం సమాజం కోసం కూడ దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారికి నేటి కాలపు అవతారున్ని స్వీకరించుటకు వివేకాన్ని ప్రసాధించు గాకా!. నేడు ప్రపంచము వినాశం వైపు పరుగెడుచున్నందున అదే విధముగా ప్రపంచమును వినాశనం నుండి కాపాడమని కూడ దుఆ చేయగలరు, దేవున్ని గుర్తించుటకు వారికి వివేకాన్ని, తెలివి తేటలను ప్రసాధించు గాకా! (ఆమీన్)

☆☆☆

## తహరీక్-ఏ-జదీద్ చివరి రెండు మాసాలు, వంద శాతం చందా చెల్లింపులకై జమాఅత్ సభ్యులకు వినతి.

తహరీక్-ఏ-జదీద్ చందా చెల్లింపు వాగ్దానాల పరంపర నవంబర్ ఒకటవ తేది నుండి అక్టోబర్ 31 వ తేది వరకు కొనసాగుననే విషయము జమాఅత్ సభ్యులందరికి తెలుసు. ఈ విధముగా చూసినచో 31 ఆగష్టు వరకు 10 మాసాలు పూర్తి అయినాయి. తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించు విషయమును గూర్చి తహరీక్-ఏ-జదీద్ పథకము ప్రారంభకులు సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: " తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించుట వైపు జమాఅత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. సంవత్సరము చివరి వరకు చెల్లించవచ్చునని భావించరాదు. ఒక రోజుకు లభించే పుణ్యఫలమును కూడ తక్కువ అంచనా వేయకూడదు. దానిని వదిలి వేయకూడదు."

**(ప్రసంగము మజ్లిస్ ముషావరత్ ఫిబ్రవరి 12, 1936 )**

ప్రపంచ వ్యాప్తముగా ధార్మిక ప్రచారము మరియు ధార్మిక విస్తరణ కోసం తహరీక్-ఏ-జదీద్ చందాను అధికముగా ఖర్చు చేయడం జరుగుతుంది. కావున తహరీక్-ఏ-జదీద్ సెక్రటరీలను ఉద్దేశించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా హితబోధ చేసిరి: " తహరీక్-ఏ-జదీద్ నిర్వాహణ కార్యకలాపాల దృష్ట్యా అత్యవసరముగా ధనమును ఖర్చు చేయవలసి ఉంటుంది. కావున సెక్రటరీలు చందాను తమ వద్ద ప్రోగు చేసుకోకుండా వెను వెంటనే ఆర్థిక విభాగమునకు చెందిన సెక్రటరీకి చందాను పంపుటకు ప్రయత్నించాలి. "

**(మాలి ఖుర్బాని, పుట 34)**

ఇందుమూలముగా జిల్లా అధ్యక్షుల వారితో, స్థానిక అధ్యక్షుల వారితో, జమాఅత్ అధ్యక్షుల వారితో, సెక్రటెరి తహరీక్-ఏ-జదీద్ వారితో చేయు మనవి ఏమనగా, తమ తమ జమాఅత్ యొక్క వార్షిక బడ్జెట్‌ను పున:పరిశీలించుతూ నూటికి నూరు శాతం చందా వసూలు చేయబడుటలో ఇన్‌స్పెక్టర్ తహరీక్-ఏ-జదీద్ గార్లకు సహకరించగలరు. ఈ విధముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆల ప్రతిఫలములను పొందు భాగ్యమును కూడ సాధించుకోగలరు.

మీ ప్రయత్నాలన్నింటిని అల్లాహ్ తాలా స్వీకరించుగాకా! జమాఅత్ సభ్యుల ధన, మాన, ప్రాణాలలో అసాధరణమైన శుభములను కల్గించుగాకా!. వారిపై తన అపార దయా, కరుణా కటాక్షాలను కురిపించుగాకా!. (ఆమీన్).

**(వకీలే మాల్ తహరీక్-ఏ-జదీద్, ఖాదియాన్.)**

☆☆☆

## 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

☆☆☆

( 12 వ పేజి తరువాత చదువుము)

మరల వారు ఇట్లు తెల్పిరి:

" నా సత్యతను నిరూపించుటకు అతడు ఎన్ని నిదర్శనాలను ప్రదర్శించినాడగా, ఒకవేళ ఈ రోజు వరకు అనగా జులై 16, 1906 వరకు వాటిని ఒక్కొక్కటిగా లెక్కించినచో సుమారుగా మూడు లక్షలకు పైగా ఉండునని దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను చేస్తున్న ప్రమాణాన్ని విశ్వసించనిచో నేను వాటి అన్నింటికి సాక్షాధారలను చూపించెదను. కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, అల్లాహ్ తాలా అన్ని వేళలా నన్ను తన వాగ్దానము ప్రకారం శత్రువుల నుండి కాపాడెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతడు తన వాగ్దానమును అనుసరించి నా అవసరములను, నా కోరికలను నెరవేర్చెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతని వాగ్దానము ప్రకారం " ఇన్ని ముహీనున్ మన్ ఆరాద ఇహానతక" అనుగుణంగా నాపై దాడులు చేయువారిని నాశనం చేస్తు నామరూపాలు లేకుండ చేసెను. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నాపై కావాలని వాజ్యములను అంటగట్టిన వారిపై అతడు తన భవిష్యవాణుల ద్వారా నాకు విజయమును ప్రసాదించెను. మరి కొన్ని నిదర్శనాలు నా అవతరణ సమయంనకు చెందినవి. ఎందుకనగా ప్రపంచము ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి నిదర్శనాలు ఏ అసత్యవంతుడి కోసం బహిర్గతము కాలేదు. మరి కొన్ని నిదర్శనాలు ప్రపంచపు పరిస్థితులను చూసినచో తెలుస్తుంది. అనగా ప్రపంచ పరిస్థితులు కూడ ఒక ఇమాం అవతరణ కొరకు ఎదురు చూస్తున్నట్లు గోచరించును. మరి కొన్ని నిదర్శనములు నా మిత్రుల కోసం నేను చేసిన దుఆలు స్వీకరించబడడం వలన బహిర్గతమైనవి. మరి కొన్ని నిదర్శనాలు నా శత్రువుల కోసం నేను చేసిన శపథపు దుఆల వలన బహిర్గతమైనది. మరి కొన్ని నిదర్శనాలు కొన్ని భయంకరమైన వ్యాదుల నుండి స్వస్థత కోసం చేసిన దుఆల వలన బహిర్గతమైనవి. వారు స్వస్థత చెందుదురని ముందుగానే నాకు తెలుపబడినది. మరి కొన్ని నిదర్శనాలు ఏవిధముగా ఉన్నాయనగా, నా కోసం, నా సత్యతను నిరూపించడం కోసం సాధారణముగా అల్లాహ్ తాలా భూమ్యాకాశముల ద్వారా ప్రదర్శితము చేసెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, నాకు సహకరించుటకు పేరుగాంచిన కవులకు, ఉన్నత కుటుంబీకులకు స్వప్నములు కూడ వచ్చెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ వారు స్వప్నంలో చూసిరి. అందులో ఆస్థాన పండితుడు, సింధు ప్రాంతములో సుమారు ఒక లక్ష వరకు శిష్యులు గల ఖ్వాజా గులాం ఫరీద్ గారు. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, కొన్ని వేల మంది జనులు వారికి స్వప్నంలో ఇతడు సత్యవంతుడు, ఇతడు దైవం నుండే పంపబడినవాడని చూసినందులకే వారు నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొందరికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్వప్నంలో కనిపించి ప్రపంచము అంతరించిపోవుటకు సిద్ధముగా ఉన్నది. ఇతడు దైవం నుండి చివరి ఉత్తరాధికారి, మసీహ్ మౌవూద్ అని తెలుపడం వలన వారు కూడ నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నేను జన్మించుటకు, యుక్త వయస్సుకు చేరుటకు పూర్వమే నా నామమును ప్రస్తావిస్తూ నేనే మసీహ్ మౌవూద్‌నని కూడ ప్రకటించిరి. అందులో నేమతుల్లా వలి, లుధియానా జిల్లా, జమాల్‌పూర్ ప్రాంతానికి చెందిన మియాం గులాబ్ షా మొ॥వారు గలరు."

**(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 71-72)**

వ్యతిరేకులు మరియు తిరస్కరించు వారిని గూర్చి వారిట్లు తెల్పిరి:

" నన్ను అంతమొందించుటకు వారు ఎంచుకోని మార్గమే లేదు, నన్ను బాధ పెట్టుటకు వారు చేయని ప్రయత్నమే లేదు. వారు పెట్టిన శాపనార్ధములలో ఇంకా ఏమైన మిగిలినవా?, హత మార్చవలెననే ఫత్వాలు జారిచేయించడంలో ఇంకా ఎవరైనా మిగిలినారా?, నాకు ఇబ్బందులు, దు:ఖములను కలుగజేయుటలో ఎక్కడైనా సున్నితమును ప్రదర్శించారా?, అలాంటప్పుడు మరి ఏ హస్తము నన్ను వీటి అన్నింటి నుండి కాపాడినది?. ఒకవేళ నేను అసత్యుడనే అయినచో దేవుడే స్వయముగా నన్ను అంతరించుటకు ప్రయత్నించును. కాని ప్రజలు ప్రయత్నిస్తున్నా కూడ వారి ప్రయత్నాలను వృధా చేయడు. పవిత్ర ఖురాన్ కూడ అతనికే సాక్ష్యమునివ్వడం, భూమ్యాకాశములు రెండు అతనికి అనుకూలంగా అద్భుతాలు ప్రదర్శించడం, వివేకం అతడే అర్హుడని అంగీకరించడం, అతని మరణం కోసం ఎదురు చూసే వారే, అతని జీవితంలో మరణించడం ఇవే అసత్యవంతుడి లక్షణాలా?. నా వ్యతిరేకతలో ముందున్న నా శత్రువులకు కల్గినట్లుగా, ప్రవక్త కాలం తరువాత ఏనాడు కూడ దైవజనులనబడే వారికి, సత్య ప్రియులనబడే వారికి భిన్నముగా వారి అభిప్రాయాలను వ్యతిరేకించు వ్యక్తికి ఈ విధముగా స్పష్టముగా అపజయము, అవమానము కలగడంను నేను ఎక్కడా చూడలేదు. ఒకవేళ వారు నా గౌరవంపై దాడి చేసినచో చివరికి వారే అగౌరవమునకు గురి అయినారు. ఒకవేళ వారు నా ప్రాణంపై దాడి చేస్తూ అతని సత్యము, అసత్యమునకు గల ప్రమాణమేమటినగా అతడు మాకన్నుల ముందే మరణించునని ప్రకటించిన వారే నా కన్నుల ముందు మరణించిరి."

**(తౌహఫ గొల్డివియా)**

**అహ్మదీయ శత్రువుల వ్యతిరేకత, బాధ పెట్టు విషయాలకు భిన్నముగా దైవ సహాయ సహకారాలు వారి (అ) కి అందినవి. వాటిని గూర్చి వారి(అ) పదాలలో:**

"నా సహాయార్థం దేవుని సంపూర్ణమైన, పవిత్రమైన చిహ్నాలు వర్షం వలే వర్షించాయి. ఒకవేళ పూర్తి అయిన ఆ భవిష్యవాణులన్నింటిని ప్రోగు చేసినచో 60 లక్షల కన్న అధికముగా ఉండును. .......ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ దేవుని సాక్షిగా తెలుపునది ఏమనగా, నా కోసం బహిర్గతమైన ఆ చిహ్నాలన్నియు నా సత్యతను నిరూపించుట కోసమే ప్రదర్శించ బడినాయని తెలుపుచున్నాను. ఒకవేళ వాటికి సాక్ష్యములను సేకరించినచో ప్రపంచములో ఏ చక్రవర్తి వద్ద లేని సైన్యం కన్న అధికముగా నా సాక్ష్యులు ఉండెదరు. "

**(ఏజాజ్ అహ్మద్ అనుబంధము నుజూలే మసీహ్)**

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: "ఇటువంటి వ్యక్తిని దైవం నాశనం చేయుటకు బదులు, తన శక్తి వంతమైన నిదర్శనాలతో అతనికి సహకరిస్తూ, అతని వాగ్దానాన్ని నిజము చేయుట కోసం ఆకాశంలో సూర్య, చంద్ర గ్రహణాలను భవిష్యవాణులకు అనుగుణముగా గ్రహణంను పట్టించి, ఆ విధముగా భవిష్యవాణి రూపంలో పూర్వపు గ్రంథాలలో అనగా పవిత్ర ఖురాన్, హదీస్‌లలో మరియు వాగ్దానం చేసిన వ్యక్తి రచన అయిన బరాహీనే అహ్మదియ్యలో కూడ పేర్కొనబడినట్లు పూర్తి చేసి ప్రపంచానికి చూపించి, మరియు సత్యవంతుల వలే శతాబ్దపు సమయానుకూలంగా దాని ప్రారంభములోనే అతనిని అవతరింపజేసి, క్రైస్తవ ధర్మము విజయము పొందు సమయంలో క్రైస్తవ ధర్మపు సిద్ధాంతాలను రద్దుచేయుటకు వచ్చు మసీహ్ మౌవూద్‌గా అతనిని వాగ్దానములతో నిలబెట్టి, అడుగడునా అతనికి సహకరించుచూ, సుమారు 10 లక్షల కన్న ఎక్కువ అతనికి అనుకూలమైన నిదర్శనాలను చూపించి, అతనికి ప్రపంచములో గౌరవమును కల్పించి, అతనిని స్వీకరించు విధముగా భూమండల మంతయు అతని కీర్తి ప్రతీష్టలను వ్యాపింపజేసి, కొన్ని వందల భవిష్యవాణులను అతని హక్కులో పూర్తి చేసి, మసీహ్ మౌవూద్ రాక కోసం ప్రవక్తలు నిర్ధారించిన రోజులలోనే అతనిని జన్మింపజేసి, అతని దుఆలను స్వీకరించి, అతని ప్రసంగాలలో ప్రభావాన్ని కల్పించి, ఈ విధముగా అన్ని రకాలుగా అతనికి సహకరించెను. వాస్తవానికి అతడు అసత్యుడే అయినచో, అనవసరముగా దేవునిపై నిందలు వేసినచో, ఈ విధమైన అనుగ్రహములు, కృపలు నా కన్న ముందుగా అల్లాహ్ తాలా మరే విధముగానైన ఎవరైనా అసత్యవంతుడిపై కురిపించినాడా?."

**(తజ్‌కిరతు షహాదతైన్)**

నేను అల్లాహ్ సాక్షిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా, నేను దేవుని వైపు నుండే అవతరింప బడినాను. నేను మోసగాడిని కానని, అసత్యవంతుడిని కానని అతనికి నా గూర్చి తెలియును. ఒకవేళ నేను దేవునిపై ప్రమాణం చేసిన కూడ, నా సహకారము కోసం అతడు బహిర్గత పర్చిన నిదర్శనాలను వీక్షించించిన పిదప కూడ నన్ను మోసగాడిగా,

అసత్యవంతుడిగానే గుర్తించుచున్నచో ఇలాంటి మోసగాడిని, అసత్యంతుడిని చూపించమని నేను దేవుని సాక్షిగా మీకు తెలుపుచున్నాను. అంతేగాకా ప్రతిరోజు అతడు దేవునిపై నిందలు వేసినా కూడ దేవుడు అతనికి సహాయ సహకారములను అందించినట్లుగా కూడ సాక్ష్యమును చూపుము. ఇలాంటి పరిస్థితులలో అతనిని నాశనం చేయాలి. కాని ఇక్కడ అందుకు భిన్నముగా జరుగుచున్నది. మరల నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా, నేను సత్యవంతుడను. నేను అతని వైపు నుండే పంపబడినాను. అయినా కూడ నన్ను మోసగాడని, అసత్యవంతుడని నామకరణం చేయడమైనది. ఇలా నామకరణం చేసి పిలుస్తూ వారు నాపై మోపిన ప్రతి వాఙ్మములో వారికి వ్యతిరేకముగా నాకు సహాయమును అందించడం జరిగినది. వాటి నుండి నన్ను కాపాడుతున్నాడు. అంతేగాకా కొన్ని లక్షల జనుల హృదయాలలో నా ప్రేమను నిల్పినాడు. నేను అతనికే నా సత్యతను అంకితము చేస్తున్నాను. ఒకవేళ మీరు సత్యవంతులే అయినచో అల్లాహ్‌పై నిందలు మోపిన వారికి, అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందించి, ఇంత కాలం వరకు జీవితంను ప్రసాదించి, అతని ఆకాంక్షలను నెరవేర్చిన అటువంటి ఒక మోసగాడిని చూపుము."

**( లెక్చర్ లుధియాన, రూహాని ఖజాయిన్ సంపుటి 20, )**

మరల వారు ఇలా తెల్పిరి:

"తన పుస్తకము ఫైజే రహ్మానిలో నా నాశనం కొరకు శాపపు దుఆ చేసిన మౌల్వీ గులాం దస్తగిరి ఎక్కడున్నాడు?. నన్ను తనకు పోటీగా భావించుకొని అసత్యవంతుడి మరణంను కోరుకున్న అతడు ఎక్కడున్నాడు?. దైవవాణి ద్వారా నా మరణపు సమయమును ప్రకటించి, నాతో ముబాహిలకు సిద్ధపడిన మౌల్వీ చిరాఘ్ దీన్ జమ్మువాలా ఎక్కడున్నాడు?. రాబోవు రమజాన్ మాసము వరకు ఇతడు నాశనమగునని సింహాసనమును అదిష్టించిన నా దేవుడు తన వాణి ద్వారా నాకు సందేశాన్ని అందించినాడని ప్రగాల్భాలు పలుకుచు నా మరణంను గూర్చి ఎంతో జోరుగా ప్రచారం చేసిన, కొన్ని వందల శిష్యులతో ఒక జమాఅత్‌నే ఏర్పాటు చేసుకొని, నా మరణం కోసం అతడు నిర్ధారించిన రమజాన్ మాసములోనే ప్లేగ్ వ్యాధితో మరణించిన ఫకీర్ మిర్జా ఎక్కడున్నాడు?. నాతో ముబాహిలా చేసి, నా మరణ వార్తనే ప్రకటించిన సాదుల్లాహ్ లుధియాన్వి ఎక్కడున్నాడు?. నన్ను ఫిర్అవ్‌నుగా చిత్రికరిస్తూ, అతని జీవితంలోనే నేను మరణించెదనని, నేను నాశనమగునని, నా గూర్చి ఎన్నో దైవ వాణులను ప్రచురించి, చివరికి నా జీవితంలోనే మరణం పొందిన మౌల్వీ మోహియొద్దీన్ లఖూ వాలా ఎక్కడున్నాడు?. తనను తాను మూసాగా పేర్కొనుచూ, నాకు ఫిర్ఆవ్‌నుగా నామకరణం చేసి, నా గూర్చి ప్లేగ్ వ్యాధితో అతని జీవితంలోనే మరణించెదనని భవిష్యవాణి చేస్తూ, చివరికి నా జీవితంలోనే తను రచించిన పుస్తకము "మూసా యొక్క కర్ర" పై అపఖ్యాతిని అంటగట్టుకొని ప్లేగ్ వ్యాధితోనే ఎంతో ఈర్ష్యతో మరణించిన బాబూ ఇలాహి బక్ష్ గారు ఎక్కడున్నాడు?.

**(చష్మా మ ఆరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23)**

సహాయకులు లేకుండా లేను నేను, దేవుని సహాయము నాతోనే యున్నది, విజయమును గూర్చిన శుభవార్తను, తెల్పుచుండెను పదే పదే దైవవాణి.

దేవునికి చెందిన వారిని, రెచ్చగొట్టడం మంచిది కాదు,

హస్తాలను సింహాలపై వేయకు, అవి తారసపడినప్పుడు ఓ మూర్ఖుడా!.

**దేవుని అవతార పురుషుల హక్కులో బహిర్గతమైన సహకార సంకేతాలు, అద్భుతాలు, మహత్యములను గూర్చి వారు (అ) ఇలా తెల్పిరి.**

" వాస్తవానికి అద్భుతాల ఉదాహరణ పౌర్ణమి రాత్రి నాటి వెన్నల వలే ఉండును. అదృష్టము కొద్ది మబ్బులు లేకున్నను, అతడు రేచికటి గలవాడైనచో, రాత్రి వేళలో సరిగా చూడలేకున్నచో అతడు ఆ వెన్నల నుండి ఎలాంటి ప్రయోజనమును పొందలేడు. ప్రళయ కాలం ఏర్పడునట్లుగా ఈ ప్రపంచములో అద్భుతాలు బహిర్గతము కావాలని కోరుకోవడం మాత్రం సరికాదు. ఎందుకనగా అలా ఇంతవరకు ఏ అద్భుతము కూడ బహిర్గతము కాలేదు. ఉదా॥ రెండు మూడు వందల మంది మృతులు సజీవులుగా మారడం, స్వర్గమును చెందిన ఫలములు వారి వద్ద ఉండడం, నరకంనకు చెందిన నిప్పు రవ్వలను కూడ తన వద్ద ఉండడం, లేదా ఒక పట్టణము నుండి మరో పట్టణము వరకు వలస వెళ్ళడం, అదే విధముగా ఒక ప్రవక్త తన సత్యాన్ని నిరూపించుకోవలసి వచ్చినచో అతని సమాజం ముందుగా వారిని గుర్తించి వీరు మృతులే, కాని ఇప్పుడు సజీవులుగా చేయబడినారు, కావున ఈ ప్రవక్త సత్యవంతుడేనని వాగ్దానం చేసిన వ్యక్తిని గూర్చి ప్రజలు ఉపన్యాసముల ద్వారా, ఉపదేశాల ద్వారా చాటి చెప్పవలెనా?. అలా అయినచో గుర్తుంచుకోండి. ఇలాంటి అద్భుతములు ప్రపంచములో ఎప్పుడు ప్రదర్శితము కాలేదు. ఇక ముందు కూడ ప్రళయ కాలం వరకు ఇలాంటి అద్భుతాలు ఏనాడు ప్రదర్శితము కావు. ఒకవేళ ఎవరైన ఇటు వంటి అద్భుతాలు గతంలో బహిర్గతమైనవని వాదించినచో వారు కేవలం కథలను మాత్రమే వల్లించుచున్నారని, అవి నిరాధారన మైనవని, అతనికి దైవ సాంప్రదాయమును గూర్చి ఎలాంటి అవగాహన లేదని గుర్తించాలి. ఒకవేళ అలాంటి అద్భుతాలు ప్రదర్శితమైనచో ప్రపంచము ప్రపంచములాగే ఉండదు. అన్ని రహస్యములు బహిర్గతమవును. అట్టి స్థితిలో విశ్వసించడం వలన ఒక ఆవగింజకు సమానమైన పుణ్యము కూడ లభించదు."

**( బరాహీనే అహ్మదియ్య, భాగము5, పుట 33)**

మరల వారిట్లు తెల్పిరి: "ఓ ప్రజలారా! శ్రద్ధగా ఆలకించండి. భూమ్యాకాశములను సృష్టించిన వాని భవిష్యవాణి ఇది. అతడు నా ద్వారా స్థాపించిన ఈ జమాఅత్‌ను అతడు ప్రపంచ దేశాలన్నింటిలో వ్యాపింపజేయును. అంతేగాకా పోటీ పరంగానైన, ఆధారముగానైన రెండు విధాలుగా ఈ సమాజానికి విజయమును చేకూర్చును. ప్రపంచములో గౌరవించబడే ధర్మముగా కేవలం ఈ ఒక్క ధర్మము మాత్రమే మిగులును. దైవం కూడ ఈ ధర్మమునకు, ఈ పరంపరకు ఎంతో ఉన్నతమైన స్థాయిని, అద్భుత శుభములను అందించును. ఈ సమాజంను అంతమొందిచాలని తపన పడే వారి ఉత్సాహమునంతయు నీరు కార్చును. ప్రళయ కాలం వచ్చువరకు ఈ విజయము శాశ్వతముగా ఉండును. ఆ రోజులు తప్పక వచ్చును. కాదు, అవి అతి సమీపంలో నున్నవి."

**(తజ్‌కిరాతుష్షాహాదతైన్)**

(వ ఆఖీరుద్దావాన అనిల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్)

وآخر دعوانا ان الحمد للہ رب العلمین

**యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము**

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 28 sep 2017 Issue No. 39

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)


# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ, దైవ నిదర్శనముల ఆధారముగా

**ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,**

**ఉపన్యాసకులు:** గౌ॥ ముజఫ్ఫర్ అహ్మద్ నాసిర్, నాజిర్ ఇస్లాహ్ ఈ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్

(గత సంచిక తరువాయి భాగం)

మరల తన శక్తి సామర్థ్యముల వరకు ఒక వర్గం వారు పోరాడిరి. అయిన కూడ వారికి ఎలాంటి మార్గము లభించలేదు.

పవిత్రుడు, పావనుడు అతడు. అసత్యకోరులకు సహాయం అందించడు.

అలా కానిచో నమ్మకమే కనుమరుగు అవును. సత్యవంతులు సిగ్గుతో తల దించుకొందురు.

మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులను అవమాన, అగౌరవపర్చి, నామ రూపాలు లేకుండా నాశనం చేసెను. సత్యవంతుని జీవితంలో అసత్యవంతుడు నాశనమగుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలో నే నాశనమైపోయిరి. కాని అసత్యవంతుడు చాలా కాలం జీవించి యుండుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తదుపరి కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిఛాయ అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులు సమాప్తం అబూజహల్ మరియు ముసల్మా కజ్జాబ్ వలే ముగిసినది. కావున ఇది యాదృశ్చికం కాదు. ఒకవేళ యాదృశ్చికమే అయినచో వారి వారి ప్రామాణికములకు అనుగుణముగా శిక్ష ఎందుకు విధించబడినది?.

అల్లాహ్ తాలా తన ప్రవక్తల మరియు అవతార పురుషులకు దేవదూతల ద్వారా సహాయ సహకారములు అందించును. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సహాయ సహకారములు అందించుటలో దేవదూతలు కూడ నిమగ్నమైనారు. చిత్ర విచిత్రమైన విధానాల ద్వారా వారి(అ) ని కష్టాల నుండి రక్షించేవారు. ప్రాపంచిక విధి విధానాలను కూడ వారి (అ) సహాయమునకు అనుగుణముగా మార్చేవారు.

ఒకసారి ఎదురైన సంఘటన ఇలా కలదు. వారు(అ) మరియు ఇతర ధర్మాలకు చెందిన కొందరు వ్యక్తులు ఒక భవనముపై నిద్రించుచుండిరి. అనుకోకుండా వారికి ఒక్కసారిగా మేలుకువ వచ్చినది. భవనము కూలిపోవునని వారు భావించిరి. బాహ్యముగా భవనము కూలిపోవుటకు ఎలాంటి ఆధారాలు కనిపించడం లేవు. భవనము పైకప్పు నుండి కేవలం కర్రను కోయునట్లుగా శబ్దం వస్తున్నది. వెంటనే వారు (అ) తమ తోటి వారందరిని మేల్కొలిపి భవనం కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది, కావున త్వరగా ఈ భవనమును ఖాళీ చేయవలెనని సూచించిరి. కాని వారు మాత్రం ఇది కేవలం భ్రమ అని, ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని, మరల నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయం తరువాత మరల వారిని వారు (అ) మేల్కొలిపి. వెంటనే భవనము ఖాళీ చేయవలెనని ఆదేశించిరి. అందుకు వారందరు మీరు కేవలం మీ భ్రమ వలన ఇతరులను అనవసరముగా ఇబ్బందులకు గురి చేయుచున్నారని తమ అభిప్రాయమును వెల్లడించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం తమ వలనే ఇంకా ఆ భవనము కూలిపోకుండా ఉన్నదని అర్థం చేసుకొనిరి. అందుకే ఒకవేళ ముందుగా నేను వెళ్ళినచో ఈ భవనము వెంటనే కూలిపోవును అని తలచి వెంటనే వారు అందరిని ముందుగా భయటికి పంపి, చివరిగా వారు(అ) భయటికి వచ్చిరి. ఈ క్రమములో వారు ముందుగా కేవలం ఒక అడుగు మాత్రమే మెట్లపై పెట్టి, మరో అడుగు తీసి రెండవ మెట్టుపై పెట్టుటకు కాలును భవనపు పై కప్పు నుండి ఎత్తిరి, వెంటనే భయంకరమైన శబ్దం చేస్తు ఒక్కసారిగా భవనపు పై కప్పు క్రిందపడి పోయెను. అక్కడ ఉన్నవారందరు ఆశ్చర్యముతో దిక్కులు చూడసాగిరి. అంతేగాకా తమను ప్రాణాలతో కాపాడినందుకు వారి(అ) కి కృతజ్ఞతలు కూడ తెల్పిరి. పైగా వారి(అ) వలనే తమ ప్రాణాలు నిలిచినాయని భావించుకొనిరి.

కొన్ని సందర్భాలలో వారి(అ) శత్రువులు వారిని హతమార్చుటకు వచ్చేవారు. కాని వారి(అ)ని హతమార్చుటకు వచ్చే వారిని గూర్చి ముందుగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా తెలుపే వాడు లేదా వారి (అ) వ్యవహార శైలితో వారే హతులయ్యేవారు. అనగా వారి సులక్షణాలను చూడగా, వచ్చిన వారి మనసు ప్రాయశ్చిత్తముతో మారిపోయేది. వారి (అ) హస్తములపై బైఅత్ చేసి హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (ర) వలే శత్రుత్వంను వీడి విధేయతను అనుసరించేవారు.

అల్లాహ్ తాలాను సాక్షిగా నిలబెట్టుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వాగ్దానమును ఈ విధముగా బహిర్గతమొనర్చెను. "ఓ నా అత్యున్నత వైభవోపేతుడా!, పావన ప్రియుడా!, సదా జీవనం గలవాడా!, సత్యప్రియులకు మార్గదర్శనం చేయువాడా!. నీ నామము ఎల్లవేళల శుభప్రధమైనది. నీ మహత్తర కార్యములకు ఏనాడు ఆవరోధములు ఉండవు. నీ శక్తి వంతమైన హస్తములు ఎల్లప్పుడు అద్భుత కార్యములను చేసి చూపును. ఈ 14వ శతాబ్ధపు కాలంలో నీవే నన్ను ఇలా సంభోదిస్తూ అవతారుడిగా పంపినావు. **సిద్ధము కమ్ము!, నేను నిన్ను ఈ కాలంలో ఇస్లాం వైభవమును చాటి చెప్పుటకు, ఇస్లాం స్వచ్ఛతను ప్రపంచములో వ్యాపింప జేయుటకు, విశ్వాసానికి పునరుజ్జీవనము పోసి దానిని పటిష్ట పర్చుటకు ఎన్నుకున్నాను, నా దృష్టిలో నీవు అంగీకరించ బడినవాడవు, నేను నా సింహాసనం వద్ద నిన్ను కీర్తించెదను, నీవు సమయం వృధా చేయబడని మసీహ్ మౌవూద్‌వు, నీవు నా ఆరాధన మరియు ప్రీతిని పొందుటకు అర్హుడైనవాడవు మరియు ప్రజలకు సందేశం అందించుటకు నిన్ను నేను ఎన్నుకున్నాను,** మీ అందరివైపు నేను పంపబడినానని, మీ అందరిలో ప్రథమ విశ్వాసిని నేనే అని ప్రకటించుమని " కూడ తెల్పినావు. అంతేగాకా "నేను నిన్ను ఇతర ధర్మాలపై ఇస్లాం తేజస్సును ప్రదర్శించుటకు, మరియు భూమండలంపై గల సర్వ ధర్మాలలో ఏ ఒక్కటి కూడ శుభములలో, వివేకంలో, బోధనలలో, దైవ సహాయ సహకారములలో, దేవుని అద్భుతమైన, మహత్తరమైన చిహ్నాలు బహిర్గతమవడంలో ఇస్లాంనకు సాటిగా నిలువకుండ ఇస్లాం ఘనతను చాటమని, నీవు నా ఆస్థానంలో పవిత్రుడవని, అందుకే నా కార్యము కొరకు నిన్ను ఎన్నుకున్నానని..." తెల్పినావు.

**(అనుబంధము, తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ 5, పుట 324)**

( 10 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz